

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

భావితరాల భవిష్యత్ కోసమే నేను పనిచేస్తున్నాను. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఎప్పుడూ ముందుంటా... ఇప్పుడున్న ఈ ఇబ్బందులు తాత్కాలికమే. టీడీపీని దెబ్బతీయాలన్ని ఎందరో ప్రయత్నించారు. కార్యకర్తలను ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారు. ప్రభుత్వ అక్రమాలపై నా పోరాటాన్ని ఆపలేవు. అంతిమంగా గెలిచేది ప్రజాస్వామ్యమే... అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమే. భయపడే..రాజీ పడే ప్రసక్తే లేదు. - నారా చంద్రబాబునాయుడు

అంత భయం ఎందుకు? కేటీఆర్ వ్యాఖ్యలకు నారా లోకేష్ కౌంటర్.. 4

పోలీసులు, ప్రైవేట్ సైన్యం లేకుండా జగన్ రెడ్డి ఇప్పుడు పాదయాత్ర చేయగలడా: అయ్యన్న పాత్రుడు 7

కాకాణి చెప్పినవన్నీ కట్టుకథలే: మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి 8

# జగన్‌కు ఆరు నెలల్లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తా!

## ప్రతిన బూనిన లోకేష్



- ఏపీలో సాగుతున్న అరాచక, విధ్వంస పాలన గురించి రాష్ట్రపతికి వివరించాం
- నేను ఢిల్లీలో దాక్కోలేదు, న్యాయవాదులు - జాతీయ పార్టీ నేతలతో చర్చిస్తున్నాను
- సీఐడీ పెట్టిన కేసులో సత్తా ఉంటే, ఢిల్లీ వచ్చి అరెస్టు చేయలేరా?
- ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులతో నాకు సంబంధమేమిటి?
- అక్రమంగా అరెస్టయిన చంద్రబాబుకి ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం ప్రకటిస్తున్నారు
- హైదరాబాద్‌లోనూ శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్నారు
- యువగళం ప్రారంభం కోసం అనుమతులు కోరాం
- ఏ ప్రాజెక్టులోనూ ఒక్కపైసా ప్రయోజనం మాకు కలగలేదు
- భవిష్యత్తుకి గ్యారెంటీ, యువగళం, వారాహి యాత్రలు అడ్డుకునేందుకే ఈ అక్రమ అరెస్టులు

2

# 29 నుంచి లోకేష్ యువగళం

ఎక్కడ ఆగిందో అక్కడినుంచే పాదయాత్ర మొదలవుతుందన్న అచ్చెన్నాయుడు



- ఈ దుర్మార్గపు ప్రభుత్వంపై పోరాటానికి త్వరలోనే టీడీపీ, జనసేన జేఏసీ ఏర్పాటు
- జనసేనతో చర్చించి రెండు పార్టీల నేతలతో రాష్ట్రస్థాయి కమిటీ
- కక్షసాధింపులే ధ్యేయంగా జగన్ సర్కార్ రోజుకొకటిగా తెరపైకి తెస్తున్న తప్పుడు కేసులపై ప్రజల్లోనే తేల్చుకుంటాం
- ఓటర్ల జాబితాలో అక్రమాలపైనా దృష్టి పెడతాం

4

శాంతియుత నిరసనలను అడ్డుకోవడం

## అప్రజాస్వామికం

మాజీ మంత్రి పరిటాల సునీత దీక్ష భగ్నం అరాచక పాలనకు నిదర్శనం: అచ్చెన్నాయుడు 2

జగన్‌ది ఫ్యాక్షన్ కక్ష..

## ధర్మమే టీడీపీకి రక్ష

- తప్పుడు కేసులు తెలుగుదేశాన్ని ఏం చేయలేవు
- వైకాపా కక్ష రాజకీయాలపై రాజీలేని పోరాటానికి సిద్ధం
- ఢిల్లీలో పార్టీ ఎంపీలు, ముఖ్యనాయకులతో సమావేశంలో లోకేష్

2

నిరసన అంటేనే

## ఉలిక్కి పడుతున్న జగన్!

- రోడ్డెక్కిన అంగన్‌వాడీలపై అంత కర్కశమా: లోకేష్
- రాష్ట్రంలో దమనకాండను ప్రజలు అంతా గమనిస్తున్నారు... త్వరలోనే ఈ ప్రభుత్వానికి పాడె కడతారు

3

ప్రజాస్వామ్యానికి

## ప్రమాద ఘంటికలు

అంగన్‌వాడీలపై పోలీసుల దాష్టీకం దారుణమన్న బ్రాహ్మణి 3

లేని, వేయని రింగురోడ్డు కేసులో..

# లోకేష్ ఏ-14

- ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిన సీఐడీ
- యువగళం తిరిగి మొదలవుతుందనగానే జగన్‌రెడ్డి కుట్రలు




విజయవాడ:రాజకీయ కుట్రల్లో భాగంగా అధికార వైసీపీ సేవలో మునిగి తేలుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న ఏపీ సీఐడీ అధికారులు ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో నారా లోకేష్‌ను ఏ 14గా చేరుస్తూ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

- మిగతా 4లో..

నటిగా ఐదు దశాబ్దాల సేవలకుగానూ..

## ప్రతిష్టాత్మక పురస్కారం!



ప్రముఖ బాలీవుడ్ సీనియర్ నటి వహీదా రెహమాన్ ను దేశీయ సినీరంగంలో అత్యున్నత పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. ఐదు దశాబ్దాల పాట భారత సినీ రంగానికి ఆమె అందించిన సేవలకుగానూ ఈ అవార్డును అందిస్తున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ట్విటర్‌లో వెల్లడించారు.

దేశమంతా ప్రశంసించిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై..

# నిరాధార ఆరోపణలు

- రూ.149కే ప్రతి ఇంటికీ టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ కనెక్షన్ ఇవ్వడం దేశంలోనే గొప్ప సాంకేతిక విప్లవం
- అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు వినోదం, విజ్ఞానం అందించటం నేరమా?
- అవినీతి జరిగిందనటమే తప్ప ఆధారాలు చూపలేని ప్రభుత్వం
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్, లేని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్.. ఇవన్నీ జగన్ కక్ష సాధింపులో భాగమే
- ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు పేరు చెప్పాలని ఒత్తిడి తెచ్చినట్లు ఐఏఎస్ అధికారి అజయ్ జైనే చెప్పాడు
- టెరాసాఫ్ట్ సంస్థపై జగన్ సర్కార్ చేస్తున్న ఆరోపణలన్నీ బూటకమే
- ప్రజల కోసం పనిచేయడం తప్ప ప్రచారం చేసుకునే అలవాటు టీడీపీకి లేదు
- ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై వాస్తవాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన ఎమ్మెల్సీ అశోక్‌బాబు

5,6



## అంగళ్లు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

అమరావతి: అంగళ్లు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటీషన్‌పై మంగళవారం హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. బెయిల్ పిటీషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పోలీసులు నమోదు చేసిన కేసులో బెయిల్ కోరుతూ చంద్రబాబు పిటీషన్ దాఖలు చేశారు. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, ప్రాసిక్యూషన్ తరపున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగళ్లులో చోటుచేసుకున్న అల్లర్ల కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ఏ1గా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు ఏపీ హైకోర్టులో బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ నెల 22న ఈ పిటీషన్‌ను విచారించిన న్యాయస్థానం మంగళవారానికి వాయిదా వేసింది. ఈ రోజు ఇరువైపులా వాదనలు ముగిశాయి. వాదనలు విన్న ధర్మాసనం పిటీషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో ఇప్పటికే కొందరికి ముందస్తు బెయిల్, మరి కొందరికి రెగ్యులర్ బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి: అమరావతి రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ పై విచారణను ఏపీ హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ సిద్ధార్థ లూథ్రా మంగళవారం వర్చువల్‌గా వాదనలు వినిపించారు. లేని రింగ్‌రోడ్ కేసులో చంద్రబాబుపై కేసు పెట్టారని ఆయన కోర్టుకు తెలిపారు. రాజకీయ కారణాలతోనే కేసు పెట్టారని ఆరోపించారు. మరోవైపు సీఐడీ తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు వినిపించారు. కోర్టు సమయం ముగియడంతో విచారణను జడ్జి వాయిదా వేశారు. బుధవారం మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని న్యాయమూర్తి తెలిపారు. రాజధాని అమరావతికి సంబంధించిన ఇన్నర్ రింగ్‌రోడ్డు, దానిని అనుసంధానించే రహదారుల అలైన్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఏప్రిల్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అదే సంవత్సరం మే 9న చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ సహా పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. చంద్రబాబును ఏ 1గా పేర్కొంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు పిటీషన్ వేశారు. చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కేసు పూర్వాపరాలను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటీషన్‌ల విచారణ నేటికి వాయిదా

విజయవాడ: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు పెట్టుకున్న బెయిల్ పిటీషన్‌తో పాటు ఆయన కస్టడీని పొడిగించాలని కోరుతూ సీఐడీ దాఖలు చేసిన పిటీషన్ల విచారణను విజయవాడలోని ఏసీబీ కోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఇప్పటివరకు ఈ కేసును విచారించిన జడ్జి మంగళవారం సెలవులో ఉండటంతో... మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సత్యానందం ఇన్చార్జి జడ్జిగా వ్యవహరించారు. పిటీషన్లపై తమ వాదనలను వినాలని చంద్రబాబు, సీఐడీ తరపు లాయర్లు జడ్జి సత్యానందంను కోరారు. అయితే, ఈ ఒక్క రోజు వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం తనకు కష్టసాధ్యమని ఆయన చెప్పారు. బుధవారం నుంచి తాను సెలవుపై వెళ్తున్నానని, బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని సూచించారు. దీంతో బెయిల్, కస్టడీ పిటీషన్ లపై విచారణ వాయిదా పడింది.

## శాంతియుత నిరసనలను అడ్డుకోవడం

# అప్రజాస్వామికం

### మాజీ మంత్రి పరిటాల సునీత దీక్ష భగ్నం

### అరాచక పాలనకు నిదర్శనం: అచ్చెన్నాయుడు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టీడీపీ శ్రేణులు చేస్తున్న శాంతియుత ఆందోళన కార్యక్రమాలను చూసి జగన్‌రెడ్డి భయపడుతున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరులు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారు. అనంతపురంలో మాజీ మంత్రి పరిటాల సునీత నిరవధిక దీక్షను అప్రజాస్వామికంగా అడ్డుకున్నారు. జగన్‌రెడ్డి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. పరిటాల సునీత పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించారు. మహిళల పట్ల కక్షపూరితంగా ప్రవర్తిస్తున్నారు. పౌరుల హక్కులను కాలరాస్తూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మంగళవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# జగన్‌కు ఆరు నెలల్లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తా!

## ప్రతిన బూనిన లోకేష్

న్యూఢిల్లీ: నాలుగు దశాబ్దాలకి పైగా స్వచ్ఛ రాజకీయాలు చేసిన చంద్రబాబుని అక్రమ అరెస్టు చేసి మాకు జగన్ గిఫ్ట్ ఇచ్చాడని, ఆరు నెలల్లో జగన్ కి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తానే తీసుకుంటానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతినబూనారు. తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి 2019 నుంచి ఏపీలో ప్రతిపక్ష పార్టీలపై జరిగిన అరాచకాలు, స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతును జగన్ నొక్కుతున్నారని, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే పోస్టులు పెట్టినా కేసులతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులతో తనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు లేకపోయినా కేసు ఎలా పెట్టారో అర్థం కావడం లేదన్నారు. రోజుకో వదంతి, తప్పుడు కేసులతో ప్రతిపక్షాన్ని వేధిస్తున్నారన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించాలని అనుమతులు కోరామన్నారు. ప్రభుత్వానికి సమాచారం ఇచ్చిన వెంటనే తన పేరుని ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చేర్చి గిఫ్ట్ ఇచ్చారని, రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభానికి అన్ని అనుమతులకి దరఖాస్తు చేశామని, ప్రభుత్వానికి సమాచారం ఇచ్చామని.. క్లియరెన్స్ వస్తే పాదయాత్ర మొదలు అవుతుందని ప్రకటించారు. తాను ఢిల్లీలో దాక్కున్నానని దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ వాళ్లు.. పెట్టించిన తప్పుడు కేసులో సత్తా ఉంటే ఢిల్లీ వచ్చి అరెస్టు చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. దీంతోనే ఇది తప్పుడు కేసు అని తేలిపోయిందన్నారు.



మా నాయకుడిని తప్పుడు కేసులో అరెస్టు చేసిన తరువాత న్యాయపోరాటంలో భాగంగా ఢిల్లీలో ఉండి న్యాయవాదులతో మాట్లాడుతున్నానని వివరించారు. ఏపీలో వైకాపా అరాచక పాలనని జాతీయపార్టీల దృష్టికి తీసుకెళ్లానన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ, యువగళం,వారాహి యాత్రలతో తాము ప్రజల్లోకి వెళ్లకూడదనే వైసీపీ వ్యూహంలో భాగంగానే ఈ తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారని లోకేష్ మండిపడ్డారు. తాము ఏ తప్పు చేయలేదని, న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. ప్రజల ముందు అన్ని వాస్తవాలు ఉంచామని, స్కాంలు అని ఆరోపిస్తున్న వైకాపా సర్కారు దగ్గర కనీస ఆధారాలు లేవని, చంద్రబాబుని ఆధారాలు అడుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. వైకాపా కుట్రపూరితంగా బనాయిస్తున్న ఏ ఒక్క కేసులో ఒక్క పైసా తనకు, తన కుటుంబం, తన ఫ్రెండ్స్‌కి రాలేదని తేల్చి చెప్పారు.

అక్రమ కేసులో అరెస్టు అయిన చంద్రబాబుకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు సంఘీభావం ప్రకటిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారంతా ప్రశాంతంగా ఉన్నారని, శాంతియుతంగా తమ నిరసన తెలుపుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు జ్యూడీషియల్ రిమాండ్‌కు వెళ్తున్నప్పుడే ప్రభుత్వ-ప్రైవేటు ఆస్తులకి ఎటువంటి నష్టం కలగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలపాలని మాకు ఆదేశాలు ఇచ్చారని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా తమ నాయకుడు నేర్పిన క్రమశిక్షణని ఫాలో అవుతూనే శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారని చెప్పుకొచ్చారు.

### రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో పరిస్థితి

రాష్ట్రపతి భవన్‌లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ ఎంపీలు కేశినేని నాని, కనకమేడల రవీంద్ర, గల్లా జయదేవ్, రామ్మోహన్‌నాయుడు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుని అరెస్ట్‌చేసిన తీరు గురించి రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా కేవలం అవినీతి బురద చల్లే లక్ష్యంతో అరెస్ట్ చేశారు అంటూ తమ వద్ద ఉన్న సమాచారాన్ని, ఆధారాలను రాష్ట్రపతికి అందించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్రపతిని కోరారు. ఏపీలోని పరిణామాలను రాష్ట్రపతికి వివరించారు.

# జగన్‌ది ఫ్యాక్షన్ కక్ష.. ధర్మమే టీడీపీకి రక్ష



- తప్పుడు కేసులు తెలుగుదేశాన్ని ఏం చేయలేవు
- వైకాపా కక్ష రాజకీయాలపై రాజీలేని పోరాటానికి సిద్ధం
- ఢిల్లీలో పార్టీ ఎంపీలు, ముఖ్యనాయకులతో సమావేశంలో లోకేష్

న్యూఢిల్లీ: ఏపీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఫ్యాక్షన్ మనస్తత్వంతో టీడీపీపై కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ధర్మమే టీడీపీకి రక్షణగా నిలుస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీ అశోకా రోడ్డు లోని ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో మంగళవారం టీడీపీ ఎంపీలు, అందుబాటులో ఉన్న ముఖ్య నేతలతో లోకేష్ సమావేశం అయ్యారు. పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు, వైకాపా సర్కారు పెడుతున్న తప్పుడు కేసులు, టీడీపీ న్యాయపోరాటం అంశాలపై చర్చించారు. ఎటువంటి సంబంధం లేకున్నా అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఏ 14గా నారా లోకేష్ పేరుని చేర్చుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేయడంపైనా నేతలు చర్చించారు. లోకేష్‌ది ఇన్నర్ రింగ్ రోడ్డుకి సంబంధించిన శాఖ కాకపోయినా, అసలు ఇన్నర్ రింగ్ రోడ్డు అనేది వేయకపోయినా, ఇందులో స్కాం అంటూ కేసు నమోదు చేసి.. అందులో ఏ 14గా నారా లోకేష్ పేరు చేర్చారంటేనే...ఇది ముమ్మాటికీ జగన్ రెడ్డి మార్క్ ఫ్యాక్షన్ కక్షసాధింపేనని నేతలు అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబుని అరెస్టు చేసినట్టే, లోకేష్‌నీ సంబంధమే లేని కేసులో ఇరికించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టుకుని వేధించినా, ధర్మం టీడీపీ పక్షాన ఉందని, న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొందాం అని తీర్మానించారు. యువగళం మళ్లీ ప్రారంభిస్తానని లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో.. ఎలాగైనా పాదయాత్రని అడ్డుకోవాలని ఈ తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారనీ నేతలు మండిపడ్డారు. అరాచక వైసీపీ పాలనపై తెలుగుదేశం పార్టీ తలపెట్టిన జనచైతన్య కార్యక్రమాలు ఏ ఒక్కటీ ఆగవని, ఎన్ని అడ్డంకులు కల్పించినా యువగళం ఆగదని, ధర్మం టీడీపీ వైపు ఉందని, న్యాయపోరాటంలో విజయం సాధిస్తామని ఎంపీలు, నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఏపీ లో జరుగుతున్న కక్ష సాధింపు రాజకీయం జాతీయ స్థాయిలో ఎండగట్టాలని, మన వైపు న్యాయం ఉంది, ఏ తప్పూ చేయలేదు అనడానికి ఆధారాలు ఉన్నాయి. వీటిని జాతీయ స్థాయిలో అందరికీ తెలిసే విధంగా పోరాడాలని ఎంపీలకు లోకేష్ మార్గనిర్దేశం చేశారు. జగన్ ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులు - నిజాలు వివరిస్తూ టీడీపీ తయారు చేసిన పుస్తకాలు పంపిణీ చేసి జాతీయ మీడియా, జాతీయ నాయకులకి ఏపీ లో జరుగుతున్న అరాచక పాలన గురించి వివరించాలని లోకేష్ అన్నారు.

# 29 నుంచి లోకేష్ యువగళం

## ఎక్కడ ఆగిందో అక్కడినుంచే పాదయాత్ర మొదలవుతుందన్న అచ్చెన్నాయుడు

- ఈ దుర్మార్గపు ప్రభుత్వంపై పోరాటానికి త్వరలోనే టీడీపీ, జనసేన జేఏసీ ఏర్పాటు
- జనసేనతో చర్చించి రెండు పార్టీల నేతలతో రాష్ట్రస్థాయి కమిటీ
- కక్షసాధింపులే ధ్యేయంగా జగన్ సర్కార్ రోజుకొకటిగా తెరపైకి తెస్తున్న తప్పుడు కేసులపై ప్రజల్లోనే తేల్చుకుంటాం
- ఓటర్ల జాబితాలో అక్రమాలపైనా దృష్టిపెడతాం



అమరావతి: టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ మంగళగిరిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో నేడు తొలిసారి సమావేశమై భవిష్యత్ వ్యూహాలపై చర్చించిందని, వాటిలో ప్రధానంగా తెలుగుదేశం-జనసేన పార్టీలు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలు, దుశ్చర్యలపై పోరాడాలనే నిర్ణయానికి వచ్చినట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఎక్కడ ఆగిపోయిందో అక్కడినుండే ఈ నెల 29వ తేదీ నుండి తిరిగి ప్రారంభమవుతుందని ప్రకటించారు.

టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ భేటీ మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగింది. అనంతరం అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు.. కక్షసాధింపు విధానాలతో పాటు పాలకుల అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు. అలానే త్వరలో రెండు పార్టీల నాయకులతో ఉమ్మడి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. ఎక్కడా చిన్న ఆధారం కూడా లేని కేసులో అన్యాయంగా మా అధినేత చంద్రబాబునాయుడిని జైల్లో పెట్టిన వైనంపై, ప్రజల పక్షాన పోరాడుతూ ప్రశ్నించే వారిపై పెడుతున్న అక్రమ కేసులపై, టీడీపీ యువనేత లోకేశ్‌పై పెట్టిన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులోని వాస్తవాలను కూడా ప్రజలకు తెలియచేయాలని నిర్ణయించాం.

ఏ కేసు..లేదా మరే విషయంలో అయినా దొంగతనం, అవినీతి జరిగినట్టు తేల్చాలంటే కనీసంగా కొన్ని ఆధారాలు ఉంటాయి. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందంటూ అన్యాయంగా చంద్రబాబుని జైల్లో పెట్టారు. ఆధారాలు చూపమంటే విచారించి చెబుతామంటున్నారు. అలానే ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌ను తెరపైకి తెచ్చారు. దానికి కొనసాగింపుగా ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారంలో తప్పు జరిగింది అంటున్నారు. నిర్మాణమే జరగని ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతి జరిగిందని చెప్పడం ఈ పనికిమాలిన ప్రభుత్వానికే చెల్లింది. ఈ విధంగా ప్రభుత్వం కక్షసాధింపులే ధ్యేయంగా రోజుకొకటిగా తెరపైకి తెస్తున్నఅంశాలపై ప్రజల్లోనే తేల్చుకోవాలని టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుందని అచ్చెన్నాయుడు చెప్పారు. అలానే నారా లోకేశ్ చేస్తున్న యువగళం యాత్రను అడ్డుకోవాలని చూస్తున్నారు. దీనిపై కూడా సమావేశంలో చర్చించాం. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌తో నిలిచి పోయిన పాదయాత్రను తిరిగి ఈ నెల 29వ తేదీ శుక్రవారం రాత్రి 8.15 నిమిషాల నుంచి రాజోలు నుంచే ప్రారంభించాలని లోకేశ్ తోపాటు మేమంతా ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నాం. పాదయాత్ర కొనసాగింపునకు అన్ని అనుమతులు తీసుకున్నాం.

ఇవన్నీ ఒకెత్తు అయితే మమ్మల్ని ఇతర వ్యవహారాల్లో తీరిక లేకుండా ఉండేలా చేసిన ఈ ప్రభుత్వం మరోపక్క ఓటర్ల జాబితాలో అవకతవకలు.. దొంగఓట్లు చేర్చడంపై దృష్టి పెట్టి అనుకున్న పనిని పక్కా ప్రణాళికతో చేసుకుంటూ పోతోంది. దొంగఓట్లు చేర్చడం, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తీసేయడం.. వంటి అక్రమాలు యథేచ్ఛగా చేస్తోంది. ఓటర్ జాబితాలను పరిశీలించి తొలగించిన అర్హుల ఓట్లు తిరిగి చేర్పించడంపై దృష్టి పెట్టాలని నిర్ణయించాం. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారుల దృష్టికి ఓటరు జాబితా సమస్యలు తీసుకెళ్లి అవి పరిష్కారమయ్యేలా చూస్తాం. ప్రభుత్వం నుంచి ప్రతిఘటన వస్తే ఈ వ్యవహారంపై కూడా పోరాడతాం. ప్రధానంగా ఈ అంశాలపైనే టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటీ చర్చించిందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ భేటీకి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, నందమూరి బాలకృష్ణ, నక్కా ఆనందబాబు, ఏఎం షరీఫ్, కొల్లు రవీంద్ర, తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు, సీనియర్ నాయకులు బీదా రవిచంద్ర యాదవ్, బీసీ జనార్దన్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లోకేష్ పార్టీ నేతలకు సలహాలు, సూచనలు అందించారు.

---

### లేని, వేయని రింగురోడ్డు కేసులో..

## లోకేష్ ఏ-14

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి నారాయణలను సీఐడీ అధికారులు నిందితులుగా చేర్చారు. నారాయణ ఇప్పటికే ముందస్తు బెయిల్ పొందారు. కాగా.. ప్రస్తుతం నారా లోకేష్ ఢిల్లీలో ఉన్నారు. తన తండ్రి చంద్రబాబును బెయిల్‌పై బయటకు రప్పించేందుకు తరచూ న్యాయవాదులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే నారా లోకేష్‌ను సైతం పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే లోకేష్‌ను సైతం అరెస్ట్ చేసేందుకు వైసీపీ కుట్ర చేస్తోందంటూ టీడీపీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంటు కేసులో లోకేష్‌ను నిందితుడి చేర్చడం ఆ ఆరోపణలకు బలాన్ని చేకూరుస్తోంది. కాగా లోకేష్ పేరు చేర్చేందుకు ఉన్న ఆధారాలేమిటి..ఏకోణంలో ఆయన పేరు చేర్చారు.. తదితర వివరాలను సీఐడీ వెల్లడించాల్సి ఉంది. కాగా సీఐడీ మెమోపై న్యాయమూర్తి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

అసలు ఈ కేసే విచిత్రమైనది. ఎందుకంటే అసలు ఇన్నర్ రింగ్ రోడ్ అనేదే ఇంత వరకు లేదు. కేవలం కాగితాలపైనే కొన్ని గీతలు ఉన్నాయి. అంతకు మించి ఒక్క సెంటు భూమిని కూడా సేకరించ లేదు. కేవలం కాగితాలపై ప్రణాళిక వేశారు. అదే పెద్ద కుట్రంటూ కేసు పెట్టేసి చంద్రబాబును ఏ 1గా, నారాయణను ఏ 2గా పెట్టేశారు. నారాయణతో పాటు ఇతరులు .. ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కానీ చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం వెళ్లలేదు. రాష్ట్రంలోని తాజాపరిణామాల నేపథ్యంలో ఇటీవలే హైకోర్టులో బెయిల్ పిటిషన్‌దాఖలు చేశారు. తాజాగా ఆ కేసులో నారా లోకేష్ ను సీఐడీ అధికారులు చేర్చారు. ఈ కేసులో అసలు నిధుల ఖర్చే జరగలేదు కాబట్టి దుర్వినియోగం అన్న సమస్య కానీ.. కుంభకోణం అన్న ప్రశ్న కూడా రాదు. అయినా రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్చి.. అస్మదీయులకు లాభం చేకూర్చారన్నది సీఐడీ వాదన. అసలు ఇన్నర్ రింగ్ రింగ్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదు.. అయినా చట్టం, న్యాయాలపై ఎంత నమ్మకం ఉంటే మంగళగిరి ఎమ్మెల్యేతో ఫిర్యాదు చేయించి మరీ కేసు నమోదు చేయించి ఉంటారు. ఏమైనా అవక తవకలు జరిగి ఉంటే.. ప్రభుత్వ అధికారులే ఫిర్యాదు చేసి ఉండాల్సింది. ఏమీ లేని గాలి కేసులను ప్రతిపక్ష నేతలపై పెట్టి.. అరెస్టులు చేసి ఏం సాధిద్దామను కుంటున్నారో కానీ.. మొత్తంగా వ్యవస్థలపైనే అనుమానం ఏర్పడేలా చేస్తున్నారు. చంద్రబాబును అరెస్ట్ చేశాం.. లోకేష్‌ను అరెస్ట్ చేస్తాం.. తర్వాత పవన్ కల్యాణ్ వంతు అని వైసీపీ నేతలు బహిరంగంగానే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అందర్నీ జైల్లో పెట్టి ఎన్నికలకు పోతామని అంటున్నారు. ప్రజాస్వామ్యంలో అది ఎలా సాధ్యమని జగన్ ముఠా గ్రహించలేకపోతోంది. అదే సాధ్యం అయితే.. ఈ నేతలంతా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జైళ్లలో ఉండేవారు కాదా అని ఆలోచించలేక పోతున్నారు. కొసమెరుపేమిటంటే పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో పేరు కూడా లేకుండా అరెస్ట్ చేసి.. రిమాండ్‌కు పంపించగలిగిన ప్రభుత్వం లోకేష్ విషయంలో మాత్రం కాస్త పద్ధతి పాటించి.. ముందుగానే నిందితుడిగా చేరుస్తూ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది.

---

### అంత భయం ఎందుకు?

## కేటీఆర్ వ్యాఖ్యలకు నారా లోకేష్ కౌంటర్..

న్యూఢిల్లీ: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగోళ్లు ప్రపంచ వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు తెలిపారని.. హైదరాబాద్‌లో కూడా తెలుగువాళ్లు ఉండటంతో శాంతియుతంగానే నిరసన తెలిపారని లోకేష్ వ్యాఖ్యానించారు. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన అంశంపై తెలుగు ప్రజలు హైదరాబాద్‌లో నిరసన తెలపడం శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమేనన్న తెలంగాణ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు తెలిపారని.. హైదరాబాద్‌లో కూడా తెలుగువాళ్లు ఉండటంతో శాంతియుతంగానే నిరసన తెలిపారని లోకేష్ వ్యాఖ్యానించారు. ఎక్కడా కూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా టీడీపీ అభిమానులు ప్రవర్తించలేదని..

అయినా వాళ్లు ఎందుకు భయపడుతున్నారో తనకు అర్థం కావడం లేదని కేటీఆర్‌ను ఉద్దేశించి లోకేష్ అన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఏపీలో టీడీపీ నేతల అరెస్టుపై ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ పాలన, ప్రతిపక్షాల అణిచివేతపై రాష్ట్రపతికి తాము వివరించినట్లు లోకేష్ తెలిపారు.

### దమ్ముంటే ఓవైసీ ఏపీకి వచ్చి పోటీ చేయాలి: టీడీపీ నేత షరీఫ్

#### ముస్లింలను ఇబ్బంది పెడుతున్న జగన్‌కు మద్దతివ్వమంటారా అని ఆగ్రహం

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ ప్రజలు నమ్మొద్దని, సీఎం జగన్ పాలన బాగుందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలపై ఏపీ శాసనమండలి మాజీ ఛైర్మన్, టీడీపీ నేత ఏఎం షరీఫ్ మండిపడ్డారు. చంద్రబాబు మీద ఎంత కక్ష ఉందో, ఎంత దురుద్దేశం ఉందో ఓవైసీ వ్యాఖ్యలతో అర్థమవుతోందన్నారు. జైల్లో చంద్రబాబు హాయిగా ఉన్నారని ఓవైసీ చెప్పారని... జైలు అంటే విహార కేంద్రమా? లేక లాడ్జా? అని షరీఫ్ మండిపడ్డారు. చంద్రబాబుది అక్రమ అరెస్ట్ అని చెబుతూ, వైసీపీ మినహా అన్ని పార్టీలు స్పందించాయని చెప్పారు. ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడటం హాస్యస్పదంగానూ విడ్డూరంగా ఉందన్నారు. ఏపీలో ముస్లింలను జగన్



అన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ బెటర్ అని అసదుద్దీన్ ఓవైసీ ఏ విధంగా చెబుతారని నిలదీశారు. ముస్లిం మనోభావాలు దెబ్బతీసిన జగన్‌ను సపోర్ట్ చేయమని చెప్పడం మంచిది కాదన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకున్నారని గుర్తుచేశారు. ముస్లింల సంక్షేమం కోసం పనిచేసిన పార్టీని కాదని నాలుగు సంవత్సరాలుగా మైనార్టీలను పట్టించుకోని వైసీపీ ఎలా సపోర్ట్ చేస్తారని నిలదీశారు. గడిచిన నాలుగేళ్లలో వంద మందికిపైగా మైనార్టీలపై దాడులు జరిగాయన్నారు. చంద్రబాబు మీద ద్వేషంతో కక్షపూరిత ధోరణితో అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి పోటీ చెయ్యాలని సవాల్ విసిరారు. ఈ రాష్ట్రంలో అడుగు పెట్టడానికి కానీ, అభ్యర్థులను నిలబెడతానికి కూడా అసద్‌కు ధైర్యం లేదని షరీఫ్ వ్యాఖ్యలు చేశారు.

## దేశమంతా ప్రశంసించిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై..

# నిరాధార ఆరోపణలు

- రూ.149కే ప్రతి ఇంటికీ టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ కనెక్షన్ ఇవ్వడం దేశంలోనే గొప్ప సాంకేతిక విప్లవం
- అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు వినోదం, విజ్ఞానం అందించటం నేరమా?
- అవినీతి జరిగిందనటమే తప్ప ఆధారాలు చూపలేని ప్రభుత్వం
- స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్, లేని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్.. ఇవన్నీ జగన్ కక్ష సాధింపులో భాగమే
- ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌లో చంద్రబాబు పేరు చెప్పాలని ఒత్తిడి తెచ్చినట్లు ఐఏఎస్ అధికారి అజయ్ జైనే చెప్పాడు
- టెరాసాఫ్ట్ సంస్థపై జగన్ సర్కార్ చేస్తున్న ఆరోపణలన్నీ బూటకమే
- ప్రజల కోసం పనిచేయడం తప్పప్రచారం చేసుకునే అలవాటు టీడీపీకి లేదు
- ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై వాస్తవాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన ఎమ్మెల్సీ అశోక్‌బాబు




అమరావతి: వినూత్నమైన ఆలోచనతో గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన గొప్ప ప్రాజెక్ట్ ఏపీ ఫైబర్ నెట్ అని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు స్పష్టం చేశారు. ఒకే కేబుల్‌పై టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్ సదుపాయం కల్పిస్తూ 2017లో నాటి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిందని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత్ నెట్ ప్రాజెక్ట్ లో భాగంగా అండర్ గ్రౌండ్ కేబుల్ వేసి, తద్వారా ప్రతి ఇంటికీ కనెక్షన్ ఇవ్వాలని తొలుత ఆలోచించిందని, దానిలో భాగమే ఏపీ ప్రభుత్వం నాడు ఏర్పాటు చేసిన ఫైబర్ ప్రాజెక్ట్ అని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు తెలిపారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌పై చట్టసభల్లో చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ, మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం ఎమ్మెల్సీలు మాక్ శాసన మండలి నిర్వహించి, ప్రాజెక్ట్‌కు సంబంధించిన వాస్తవాలను ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారు. ఈ సందర్భంగా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ అమలు కోసం తొలుత ప్రైస్ వాటర్ కూపర్ (పీడబ్ల్యూసీ) సంస్థ అధ్యయనం చేసి,మొత్తం ఏపీ అంతటా అండర్ గ్రౌండ్ కేబుల్ వేయడానికి రూ.5,600 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసిందని చెప్పారు. దాంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఖర్చుతో దాన్ని ఎలా అమలు చేయాలా అని ఆలోచించింది. ఆ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు తనలోని సాంకేతిక నిపుణుడిని బయటకు తీసుకొచ్చి, కేబుల్ వేయడానికి అంత ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని, ఇప్పటికే ఉన్న విద్యుత్ స్తంభాల మీదుగా కేబుల్ తీసుకెళితే, తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని చెప్పారు. ఆయన ఆలోచన ప్రకారమే నాటి ప్రభుత్వం కేవలం రూ.330 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా ప్రాజెక్ట్‌ను అమలుచేసింది. ప్రాజెక్ట్ అమలును ఇన్‌క్యాప్ (ఆంధ్రప్రదేశ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్)కు అప్పగించారు. టీవీ కనెక్షన్, ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్‌ను కేవలం రూ.149లకే నాటి ప్రభుత్వం అందించడం నిజంగా గొప్ప సాంకేతిక విప్లవమనే చెప్పాలి. దాదాపు 5 వేల గ్రామాలను కలుపుతూ 24 వేల కిలోమీటర్ల వరకు కేబుల్ వేశారు. అండర్ గ్రౌండ్ ద్వారా కేబుల్ వేస్తే రూ.5,600 కోట్లు అవుతుందన్న ప్రాజెక్ట్ ను, ఏపీ ప్రభుత్వం కేవలం రూ.330 కోట్లతో పూర్తి చేయడంపై దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని అశోక్‌బాబు చెప్పారు.

ఇలాంటి కొత్త ప్రాజెక్టులు అమలు చేసేటప్పుడు సహజంగానే కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయి. అలానే విద్యుత్ స్తంభాలపై కేబుల్ వేస్తూ, ప్రతి స్తంభానికి పాయింట్ ఆఫ్ కనెక్టివిటీ ఏర్పాటుచేస్తూ, అక్కడినుంచి ఇంటింటికీ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించి, టెండర్లు పిలిచారు. టెండర్లలో నాలుగు కంపెనీలు ఈసీఐఎం, స్టెరిలైట్, టెరా సాఫ్ట్, పేస్ పవర్ సిస్టమ్స్ పాల్గొన్నాయి. వాటిలో స్టెరిలైట్ ఆప్టికల్ ఫైబర్ తయారీ సంస్థ. ఈసీఐఎం అనేది డేటా మేనేజ్‌మెంట్ కంపెనీ. ఎల్ 1గా టెరాసాఫ్ట్ సంస్థ నిలిచింది.ప్రాజెక్ట్‌ను ఏ సంస్థకు ఇవ్వాలనే దానిపై నాటి ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ నేతృత్వంలో హై పవర్ కమిటీని వేసింది. సదరు కమిటీ సూచనమేరకు టెరాసాఫ్ట్‌కు ప్రాజెక్ట్ అమలుఅప్పగించిందని అశోక్‌బాబు తెలిపారు.

### అతి తక్కువ ఖర్చుతో అమలు.. దేశవ్యాప్తంగా ప్రశంసలు

2015లో ఎంపికైన టెరాసాఫ్ట్ సంస్థ, 2016నాటికే కొన్నిప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా కనెక్షన్లు ఇచ్చేసింది. 2017 చివరి నాటికి మిగిలిన మొత్తం ప్రాజెక్ట్ పూర్తిచేసింది. ప్రాజెక్ట్ అమలు కోసం రాష్ట్రంలో 3.75లక్షల విద్యుత్ స్తంభాలు ఉపయోగించి, 24 వేల కిలోమీటర్ల వరకు 24 కోర్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేశారు. 24 కోర్ కేబుల్ అనేది చాలా లేటెస్ట్ కేబుల్. కేబుల్ లో తలెత్తే సమస్యల పరిష్కారానికి ఎక్కడికక్కడ ఉండే విద్యుత్ సబ్ స్టేషన్లలో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ కోసం రిలే స్టేషన్ల లాంటివి ఏర్పాటు చేశారు. ఆ సబ్ స్టేషన్ల నుంచి మండల కేంద్రాలకు, అక్కడినుంచి గ్రామాలను కలుపుతూ కనెక్షన్ ఇచ్చారు. ఈ ప్రాసెస్‌లో 2,455 సబ్‌స్టేషన్లను అనుసంధానిస్తూ, 670మండల కేంద్రాలు, 13 జిల్లా కేంద్రాల మీదుగా కేబుల్ తీసుకెళ్లారు. 2019మార్చి నాటికి రాష్ట్రంలో మొత్తం 10లక్షల గృహ కనెక్షన్లు, 9 వేల వ్యాపార కనెక్షన్లు ఇవ్వడంతో పాటు, 3 వేల స్కూళ్లకు కూడా కేబుల్ కనెక్షన్ ఇచ్చారు. మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్న సదుద్దేశంతో నాటి ప్రభుత్వం గూగుల్ ఎక్స్ వారితో కూడా ఒప్పందం చేసుకుంది. కేవలం రూ.149లకే మూడు సౌకర్యాలు కల్పిస్తూ(టెలిఫోన్, టీవీ, ఇంటర్నెట్) కేబుల్ కనెక్షన్ ఇచ్చింది.ఈప్రాజెక్ట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్.ఎస్.వోలు నిరసన తెలిపారు. 2017లో నాటి టీడీపీ ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రాజెక్ట్ 2019 నాటికి పదిలక్షల కనెక్షన్లతో ప్రభుత్వానికి నెలకు రూ.8.70 లక్షల ఆదాయం వచ్చేలా చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ ఆదాయం ఇంకా పెరిగింది. టీడీపీ ప్రభుత్వం రూ.149లకు అందించినసౌకర్యాన్ని వైసీపీ ప్రభుత్వం రూ.350లు చేసింది. దాంతో కనెక్షన్లు తగ్గినా ఆదాయం మాత్రం తగ్గలేదు. ప్రాజెక్ట్ ప్రారంభించినప్పటి నుంచీ నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.930 కోట్ల నుంచి రూ.1070కోట్ల ఆదాయం వచ్చినట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. గూగుల్ ఎక్స్‌తో చేసుకున్న ఒప్పందంవల్ల అటవీ ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గంలోని మారుమూలప్రాంతమైన జాజివలసలో కూడా ఫైబర్ నెట్ కనెక్షన్ ఇచ్చారు. అప్పుడు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న వంతల రాజేశ్వరి నాటి ముఖ్యమంత్రితో ఫైబర్ నెట్ కేబుల్ ద్వారా ఫోన్లో సంభాషించారు. రూ.149లకే నాటి ప్రభుత్వం విశాఖపట్నం డేటా సెంటర్ నుంచి ప్రతి ఇంటికీ 250కి పైగా టీవీ ఛానెళ్లు, 50ఎంబీపీఎస్ హై స్పీడ్ నెట్, అన్‌లిమిటెడ్ ఫోన్ కాలింగ్ సదుపాయాలు కల్పించింది. ఏపీ ప్రభుత్వం తక్కువ వ్యయంతో సమర్థ వంతంగా అమలుచేసిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభించాయని అశోక్‌బాబు వివరించారు.

### వైసీపీ ప్రభుత్వ నిరాధార ఆరోపణలు

ఇంత గొప్ప ప్రాజెక్ట్ పై వైసీపీ ప్రభుత్వం నిరాధార ఆరోపణలు చేస్తూ, గత ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్న చేస్తోంది. ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌లో రూ.120కోట్లు అన్యాక్రాంతం అయ్యాయని దుష్ప్రచారం చేస్తోంది. మొత్తం ప్రాజెక్ట్ అమలుకు అయిన వ్యయం రూ.333 కోట్లు అయితే, దానిలో నాటి ప్రభుత్వం కాంట్రాక్ట్ సంస్థలకు చెల్లించింది రూ.280 కోట్లే, ఆసొమ్ములో కూడా 120కోట్లు పక్కదారి పట్టాయని చెబితే మరి ఇంత గొప్ప ప్రాజెక్ట్ ఎలా అమలైంది.. పది లక్షల కనెక్షన్లు ఎలా ఇచ్చారనే ప్రశ్నలకు మాత్రం వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పదని అశోక్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### టెరాసాఫ్ట్ సంస్థ ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్‌పై దుష్ప్రచారం..

ఎల్-1గా ఎంపికైన టెరాసాఫ్ట్ సంస్థ నాటి ప్రభుత్వానికి సమర్పించిన ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ బోగస్ అని ఈ ప్రభుత్వం చెబుతోంది. ఆ సంస్థకు ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ ఇచ్చిన సిగ్నమ్ సంస్థ ఈ వ్యవహారంపై భిన్నవాదనలు వినిపించింది. వైసీపీ ప్రభుత్వ ఒత్తిడితోనే తాను నకిలీ ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ టెరాసాఫ్ట్‌కు ఇచ్చినట్టు చెప్పానని సిగ్నమ్ సంస్థ యజమాని గౌరీశంకర్ ఒక సందర్భంలో చెప్పారు. మరో సందర్భంలో అసర్టిఫికెట్ ఫోర్జరీ అని చెప్పాడు. అలా చెప్పిన అతన్నే ఈ ప్రభుత్వం ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా నియమించింది. అతను తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చి తమకు అనుకూలంగా వ్యవహరించాడనే వైసీపీ ప్రభుత్వం అతనికి ఈ పదవి కట్టబెట్టింది. గౌరీ శంకర్ విద్యార్హతలు.. అనుభవంపై టీడీపీ సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగితే అతను కేవలం ఇంటర్ మాత్రమే చదివాడని తేలింది. అతని విద్యార్హతల సమాచారం బయటకు పొక్కడంతో ఈ ప్రభుత్వం అతన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా తప్పించి ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ ఇచ్చి చేతులు దులుపుకుంది. టెరాసాఫ్ట్ సంస్థకు ఇచ్చిన ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ ఫోర్జరీనో.. నిజమైనదో గౌరీ శంకర్ ఎలా చెబుతాడు... తేల్చాల్సింది సీఐడీ.కానీ ఇదేమీ జరగలేదు. అతని వాదన పట్టుకొని ఈ ప్రభుత్వం కావాలనే గత ప్రభుత్వం పై ఆరోపణలు చేసిందని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

దీనికి సంబంధించి ప్రభుత్వ ఆరోపణలపై వాస్తవాలు తెలియజేశారు

**ఆరోపణ:** టెరాసాఫ్ట్ సంస్థ కంపెనీల నమోదు చట్టం కింద నమోదు కాలేదు

**వాస్తవం:** ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ అమలుకు టెరాసాఫ్ట్ సంస్థను ఎంపిక చేసేముందు నాటి చంద్రబాబు ప్రభుత్వం టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీ, హై పవర్ కమిటీలు వేసింది. ఆ కమిటీలు నిర్ధారించడంతో పాటు, ఎల్-1గా టెండర్ కోట్ చేశాకే ఆ సంస్థను ఎంపిక చేశారు.

**ఆరోపణ:** టెరాసాఫ్ట్‌సంస్థ గతంలో సివిల్‌సప్లైస్ ఈ పోస్ మిషన్ల సరఫరాకు సంబంధించి బ్లాక్ లిస్ట్‌లో ఉంది

**వాస్తవం:** ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ టెండర్ దాఖలు చేయడానికి ముందే టెరాసాఫ్ట్ సంస్థ హైకోర్టుని ఆశ్రయించి బ్లాక్ లిస్ట్‌పై స్టే తెచ్చుకుంది. టెండర్ ఫైల్ అయ్యేనాటికి ఆసంస్థ బ్లాక్ లిస్ట్‌లో లేదు.

**ఆరోపణ:** హరిప్రసాద్‌పై క్రిమినల్ కేసులుంటే, అతన్ని టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీలో నియమించారు

**వాస్తవం:** హరిప్రసాద్ గతంలో ఈవీఎం లను ఎవరైనా ప్రభావితం చేయవచ్చంటూ ప్రజంటేషన్ ద్వారా మీడియా ముందు ప్రదర్శన ఇచ్చారు.అప్పుడు అతను తీసుకొచ్చిన ఈవీఎంలు ఎక్కడినుంచి వచ్చాయని, అలా తేవడం తప్పని కేసు పెట్టారు. ఒక సాంకేతిక నిపుణుడిగా ఆయన పనితీరు గమనించే టెండర్ ఎవాల్యుయేషన్ కమిటీలో ఏడుగురు సభ్యుల్లో ఒకడిగా ఆయన్ని నియమించారు. అంతే తప్ప మొత్తం అతనే సర్వం కాదు. అలానే ఆయనకు ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకునే హక్కు కూడా లేదని అనాడే ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది.

**ఆరోపణ:** టెరాసాఫ్ట్ అనే సంస్థకు టెరాక్లౌడ్ అనే మరో అనుబంధ సంస్థ ఉంది.. దానిలో హరిప్రసాద్ డైరెక్టర్

**వాస్తవం:** సాంకేతిక నిపుణులుగా ఉన్నవారు ఎవరైనా అనేక సంస్థలకువారి సేవలు అందిస్తుంటారు.అది సహజంగా జరిగేదే.న్యాయవాదులు,ఆడిటర్లు పలు సంస్థలకు పనిచేసినట్టుగా. టెరా క్లౌడ్ సొల్యూషన్స్ సంస్థ 2010లో రిజిస్టర్ అయినా,తరువాత వ్యాపారం ఏమీ చేయని సంస్థగా నిలిచింది. ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్ టెండర్ల ఎవాల్యుయేషన్ కమిటీలో సభ్యుడిగా చేరేనాటికి హరిప్రసాద్ టెరాక్లౌడ్ డైరెక్టర్‌గా, సాంకేతిక నిపుణుడిగా లేరు.

**ఆరోపణ:** మొత్తం ప్రాజెక్ట్‌లో నాసిరకం మెటీరియల్ సరఫరా చేసి వందలకోట్లు కొట్టేశారు

**వాస్తవం:** టెండర్‌లో నిర్దేశించిన విధంగా కేబుల్,ఇతర పరికరాలు తీసుకురావాలని ముందే నాటి రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలకు నిబంధనలు పెట్టింది. ఆ నిబంధనల్లో చాలా స్పష్టంగా ఆప్టిక్ కేబుల్ ప్రపంచంలోనే బెస్ట్ నెట్ వర్కింగ్ కంపెనీ అయిన సిస్కో, ఇటలీ ప్రభుత్వసంస్థ అయిన ఆల్టిస్ సంస్థల నుంచే అన్నిరకాల పరికరాలు తీసుకోవాలని చెప్పింది. 24 వేల కిలోమీటర్లు వేయడానికి అవసరమైన 24 కోర్ ఆప్టిక్ ఫైబర్‌కేబుల్ వ్యయం మొత్తం రూ.70 కోట్లు అయ్యింది. అలానే రూ.90కోట్ల ఖర్చుతో 2,455 పీ.వో. పీ కేంద్రాలు, 670మండల కేంద్రాలు అనుసంధానం చేశారు. పరికరాలు, ఇతర పరిజ్ఞానం వ్యయం రూ.117కోట్లు అయ్యింది. ఈ విధంగా మూడు అంశాలకు ఆ మూడు ప్రత్యేక టెండర్లు పిలిచారు. ఈ విధంగా ఏ సంస్థ దేనికి ఎంత ఖర్చు పెట్టిందనే వివరాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మొత్తం ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ విలువను నాటి ప్రభుత్వం రూ.321కోట్లుగా నిర్ధారిస్తే, దాని అమలుకు వచ్చేసరికి ఆ వ్యయాన్ని రూ.291 కోట్లకు తగ్గించింది. ఈమొత్తంలో రూ.120కోట్ల అవినీతి జరిగిందనడం పచ్చి అబద్ధం కాక మరేమిటి?

**ఆరోపణ:** తమకు కావాల్సిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టారు

**వాస్తవం:** ప్రాజెక్ట్ అమలుకు ముందుకొచ్చిన కంపెనీలకు మాత్రమే ప్రభుత్వం డెరెక్ట్‌గా చెల్లింపులు చేస్తుంది. ఆ కంపెనీలు ఇతర కంపెనీలకు చేసే చెల్లింపులతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదు.

- (మిగతా వివరాలు 6లో)

## దేశమంతా ప్రశంసించిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై..

# నిరాధార ఆరోపణలు




(5వ పేజీ తరువాయి)

ఉదాహరణకు పోలవరం ప్రాజెక్ట్ దక్కిం చుకున్న ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి నేరుగా చెల్లింపులు చేయడం కోసం ఎస్క్రో ఖాతాలద్వారా నిధులు చెల్లించారు. అలానే ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌కు అవసర మైన పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించిన సిస్కో, అల్టిస్ సంస్థలకు ఎస్క్రో అకౌంట్ ద్వారానే చెల్లింపులు చేశారు. దానికి వారిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్(డీ.ఆర్.ఐ) విచారించినప్పు డు ముందే అనుకున్న పథకం ప్రకారం చంద్రబా బు పేరు చెప్పాలని ఒత్తిడి చేశారు. కేబుల్ ఏర్పా టు..పరికరాలు అందించడం,పీ.వో.పీల ఏర్పాటనే మూడు ప్రాజెక్టులు మూడు పద్ధతుల్లో జరిగినప్పు డు ఎక్కడా అవినీతి జరిగిందని చెప్పడానికి ఎలాం టి ఆధారాలు లేవు. ఏపీ సీఐడీ పరిధిలోని డీఆర్ఐ వారే ఏదో తప్పు జరిగిందని చెప్పడానికి కట్టుకథలు అల్లారు.

2015లో ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన జీవో ఇచ్చింది మొదలు.. 2017లో ప్రాజెక్ట్ లాంఛ్ అయ్యేవరకు మొత్తం ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ అమలు విధివిధానా లు మొత్తం టెక్నికల్ కమిటీ.. టెండర్ కమిటీ... ఎవాల్యుయేషన్ కమిటీల్లోని సభ్యులే పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నారు. నేరుగా సీఎం దీనిపై పర్యవేక్షణ చేయడం గానీ, ఫైళ్లు పరిశీలించడం గానీ జరగలేదు. కేవలం రాజకీయ కక్షతోనే ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో కీలకంగా వ్యవహరించిన సంస్థలు, వ్యక్తుల్ని వైసీపీప్రభుత్వం వేధించి, చంద్రబాబు పేరు చెప్పాలని భయపెట్టింది.

**ఆరోపణ: అధికారులు ఒత్తిళ్లకు తలొగ్గి నిధుల దోపిడీకి సహకరించారు**

**వాస్తవం:** చంద్రబాబుని ఎలాగైనా ఈ వ్యవహారంలో ఇరికించాలన్న దురుద్దేశంతో నాటి ప్రభుత్వంలో ఇన్ క్యాప్ ఎండీగా పనిచేసిన అధికారిని అక్రమంగా అరెస్ట్ చేశారు. చంద్రబాబు పేరు చెబితే వదిలేస్తామని అతన్ని ప్రలోభపెట్టారు. అతనే కాకుండా మరికొందరిని ప్రభుత్వం ఇలా చేయడంతో కొందరు వారు కోరిన విధంగా స్టేట్ మెంట్లు ఇచ్చారు. కానీ వారు చెప్పినవాటికి ఎక్కడా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో న్యాయస్థానం వారికి బెయిల్ మంజూరు చేసింది.

**ఆరోపణ: హరిప్రసాద్ కుటుంబసభ్యుల ఖాతాల నుంచి పెద్దమొత్తంలో నిధులు ఇతర ఖాతాలకు వెళ్లాయి**

**వాస్తవం:** హరిప్రసాద్ కుమార్తె అమెరికాలో చదివేటప్పుడు ఆమె చదువుకోసం ఆయన తన స్నేహితుడు.. జెమినీ సంస్థకు చెందిన కోటేశ్వరావు వద్ద కొంత డబ్బు తీసుకుంటే, అది అవినీతి ద్వారా వచ్చిన సొమ్ము అని ఈ ప్రభుత్వం కట్టుకథలు అల్లింది. వారిద్దరిని విచారణ పేరుతో వేధిస్తే.. ఇద్దరూ న్యాయస్థానాలను ఆశ్రయించి బెయిల్ పొందారు. అలానే ఎవాల్యుయేషన్ కమిటీలో సభ్యులైన అజయ్ జైన్ ను కూడా వేధించారు.

ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలకు సంబంధించి నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ లో రూ.120కోట్ల అవినీతి జరిగిందని, రూ.62కోట్లు స్టాండర్డ్ గైడ్ లైన్స్ కు విరుద్ధంగా అన్యాక్రాంతం అయ్యాయని పేర్కొన్నారు. ఆ డీవియేషన్స్ ఏమిటో మరలా స్పష్టంగా ఎక్కడా దానిలో పేర్కొనలేదు. అలానే పీ.వో.పీల ఏర్పాటులో విద్యుత్ స్తంభాల మధ్య సమదూరం పాటించలేదని మరో ఆరోపణ. ఆ స్తంభాలు ఇప్పుడు కొత్తగా వేసినవి కావు. ఎప్పటినుంచో ఉన్నవే. వాటిని టీడీపీ ప్రభుత్వం కావాలనే పీ.వో.పీలు దగ్గర దగ్గరగా ఏర్పాటుచేసి రూ.20కోట్లు కాజేసిందని ఆరోపించడం నిజంగా సిగ్గుమాలిన తనమే. నిధుల విడుదల సమయంలో అన్ని అంశాలు పరిశీలించకుండా 29.29 కోట్లు దుర్వినియోగం చేశారని చెప్పడం కూడా పచ్చి అబద్ధమే. సెట్ టాప్ బాక్సులు... ఇంటర్నెట్ స్పీడ్, కేబుల్ కనెక్షన్ పనితీరుని సక్రమంగా పరిశీలించాకే నిధులు విడుదల చేశారు. ఇంటర్నెట్ స్పీడు కచ్చితంగా ఎవరూ అంచనా వేయలేరు. ఈ విధంగా మొత్తం రూ.119.90కోట్ల అవినీతి జరిగింది..ఈ సొమ్మంతా రాజకీయనేతలకు చేరిందని ఆరోపిస్తూ, అనేక సంస్థల్ని, వ్యక్తుల్ని వైసీపీ ప్రభుత్వం అకారణంగా వేధించింది.

### రూ.120 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడమే తప్పు, ఎలాంటి ఆధారాలు వైసీపీ ప్రభుత్వం వద్ద లేవు

రూ.5,600 కోట్ల వ్యయం అయ్యే ప్రాజెక్ట్‌ను రూ.320 కోట్లతో పూర్తిచేసి, దానిలో కూడా సంస్థలకు కేవలం రూ.290 కోట్లు మాత్రమే చెల్లించి రాష్ట్రంలో 10లక్షల కనెక్షన్లు అందించి, ప్రభుత్వానికి రూ.930 కోట్ల నుంచి రూ.1000 కోట్ల ఆదాయం వచ్చేలా చేయడమే టీడీపీ ప్రభుత్వం చేసిన తప్పా? రూ.120 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడమే తప్పు, అ డబ్బు ఎటు నుంచి ఎవరికి వచ్చిందనే ఆధారాలు లేవు. ఐపీఎస్ అధికారి అజయ్ జైనే స్వయంగా ఈ ప్రభుత్వం తనను ఇబ్బంది పెట్టిందని చెప్పారు. ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ అమలు దేశంలోనే బెస్ట్ మోడల్ గా నిలిచింది అనడం అతిశయోక్తి కాదు. ఈ ప్రభుత్వం తయారుచేసిన ఎఫ్.ఐ.ఆర్ లో స్టాండర్డ్ గైడ్ లైన్స్ అని ఊరికే ఒక మాట చేర్చారు. ఆ గైడ్ లైన్స్ ఏమిటో మాత్రం స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. అలానే పీ.వో.పీల ఏర్పాటులో విద్యుత్ స్తంభాల మధ్య నిర్ణీత దూరం అనేది ఎవరైనా ఎలా చేస్తారు? ఎప్పుడో వేసిన విద్యుత్ స్తంభాలపై టీడీపీ ప్రభుత్వం వేసిన కేబుల్ లైన్లో తప్పెలా జరుగుతుంది? ప్రాజెక్ట్ లో అవినీతి జరిగితే 2019 నాటికి రాష్ట్రంలో 9.70లక్షల కనెక్షన్లు ఎలా ఏర్పాటయ్యాయి? వాటిద్వారా అప్పట్లోనే నెలకు ప్రభుత్వానికి రూ.8.70కోట్ల ఆదాయం ఎలా వచ్చింది? టీడీపీ ప్రభుత్వంలో ఉన్న కనెక్షన్లు వైసీపీ ప్రభుత్వంలో లేవు. చాలా తగ్గాయి..కారణం ఏమిటంటే ఎం.ఎస్.వోలు వారి సొంత కనెక్షన్లు వినియోగించడం.. కొన్ని ఛానెళ్ల కనెక్షన్లు తొలగించడం చేశారు. అయినా కూడా ఈ ప్రభుత్వానికి ఆదాయం తగ్గలేదు. ఎందుకు తగ్గలేదంటే రూ.149ల నెలవారీ ఛార్జ్‌ను ఈ ప్రభుత్వం రూ.350కు పెంచిందని అశోక్‌బాబు వివరించారు.

### మంచి చేయడమే టీడీపీకి తెలుసు.. దాన్ని ప్రచారం చేసుకోవడం తెలియదు

ప్రజావేదికను కూల్చినప్పుడే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మనస్తత్వం ఏమిటో అర్థమైంది. చంద్రబాబు తీసు కొచ్చిన ఏ ప్రాజెక్ట్ కూడా రాష్ట్రంలో ఉండకూడదన్నదే జగన్ లక్ష్యం. అది ప్రజలకు ఉపయోగపడేదైనా.... రాష్ట్రానికి ఆదాయం వచ్చేదైనా ఉండకూడదంతే. టీడీపీ ప్రభుత్వం సమర్థవంతంగా రాష్ట్రంలో అమలుచేసిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ వల్ల కరోనా సమయంలో చాలా మంది ఇంటినుంచే ఇంటర్నెట్ ద్వారా పని చేయగలి గారు. ప్రజలకు మంచి చేయడం తెలిసినంతగా... దాన్ని ప్రచారం చేసుకోవడం టీడీపీకి సరిగా తెలి యదనే చెప్పాలి.పోలవరం నిర్మాణంలో జరిగే అలస్యం వల్ల రైతులు ఇబ్బంది పడకూడదని ముందు గా కృష్ణా డెల్టా రైతాంగానికి మేలు చేయడంకోసం పట్టిసీమ ప్రాజెక్ట్ నిర్మించింది. కానీ గుంటూరు, కృష్ణా జిల్లాల్లో 2019 ఎన్నికల్లో టీడీపీని ప్రజలు ఆదరించలేదు. ఈ ప్రభుత్వం ఏమీ చేయకుండానే అన్నీ చేస్తున్నట్టు విషప్రచారం చేస్తోంది.. టీడీపీ ప్రభుత్వం మాత్రం చేసింది కూడా చెప్పుకోలేకపోయింది. ఎంత దుష్ప్ర చారం చేసినా ప్రజలకు అంతిమంగా వాస్తవం ఏమిటో కచ్చితంగా తెలుస్తుంది. టీడీపీ ప్రభుత్వం ఏం చేసిం దో.. చంద్రబాబు ఎలాంటి నాయకుడో ప్రజలకు నాలు గేళ్ల జగన్ పాలన చూశాక బాగా అర్థమైంది. జగన్ రెడ్డి అతని అవినీతి, బులుగు మీడియాలో ఎంతగా దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ఏ సంస్థకైనా ఎస్క్రో అకౌంట్ల ద్వారా నిధులు చెల్లిస్తే అది వెనక్కు రావడం అనేది అసాధ్యం. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ కోసం అమలుచేసిన సంస్థలకు నాటి ప్రభుత్వం చెల్లిం చిన సొమ్ములో ఏ సంస్థకు చెల్లించిన రూపా యైనా తిరిగి వెనక్కు వచ్చిందని ఈ ప్రభుత్వమే నిర్ధారించలేక పోయింది. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పై ఈ ప్రభుత్వంలోని విచారణ సంస్థ నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ లో ఎక్క డా ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని గానీ.. ఒక రూపాయి ఫలానా వ్యక్తి నుంచి ఫలానా వ్యక్తికి వచ్చిందని గానీ నిరూపించలేదు. దానికి సంబంధిం చిన ఎలాంటి అధారాలు కూడా ఈ ప్రభుత్వం వద్ద లేవు. గల్లా జయదేవ్ కంపెనీ సెట్ టాప్ బాక్సుల్ని ఈ ప్రాజెక్ట్ లో వినియోగించారనే ఆరోపణ కూడా అవాస్తవమే. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో వినియోగించిన సెట్ టాప్ బాక్సులు అన్నీ విదేశాలనుంచి దిగుమతి చేసుకున్నవే. అసలు ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ లో వినియోగించిన సెట్ టాప్ బాక్సులు కేవలం కేబుల్ టీవీ ప్రసారాల కోసం మాత్రమే. ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్ కోసం ప్రత్యేక డివైజ్ ఇచ్చారు. ఆ డివైజ్ ద్వారానే అన్ లిమిటెడ్ కాల్స్.. ఇంటర్నెట్ సదుపాయం పొందవచ్చు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్.. ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్.. అని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులన్నీ వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపులో భాగంగా తెరపైకి తెచ్చిన అంశాలు మాత్రమే అని అశోక్ బాబు తేల్చిచెప్పారు.

---

## ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తున్న జగన్‌రెడ్డి

**విశాఖలో పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినూత్న నిరసన**

విశాఖ (చైతన్యరథం): సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేశారంటూ.. విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యతిరేకిస్తూ గాజువాకలో వినూత్న పద్ధతిలో నిరసన చేపట్టారు. ప్రజాస్వామ్యానికి సంకెళ్ల పేరిట టీడీపీ కార్యకర్తలు జైల్లో ఉన్నట్టుగా, సంకెళ్లు వేసుకుని నిరసన తెలియజేశారు. చంద్రబాబు అరెస్టు వ్యతిరేకిస్తూ కనీసం నిరసన చేయనివ్వడం లేదని అందుకు నిదర్శనంగానే చేతికి సంకెళ్లు వేసుకుని, జైలు ఊచలు వెనుక నిల్చుని నిరసన చేశామని పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావుతో ఇతర కార్పొరేటర్లు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు పుచ్చా విజయకుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తున్నారని, అందుకు నిరసనగా తమ గొంతు వినిపించే వారిని పోలీసులు విచక్షణ రహితంగా అరెస్టు చేస్తున్నారని పల్లా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకలను అక్రమ కేసులు పెట్టి కక్ష సాధిస్తున్నారని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.



రైతులకు చేసిన సాయం.. వ్యవసాయంపై అసెంబ్లీ సాక్షిగా

# కాకాణి చెప్పినవన్నీ కట్టుకథలే

## తెలుగురైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ధ్వజం

- ఆత్మస్తుతి, పరనిందతో దేవాలయం లాంటి శాసనసభలో అవాస్తవాలు వల్లెవేసిన మంత్రి
- వైసీపీవారికి వరంగా.. రైతులకు శాపంగా మారిన రైతుభరోసా కేంద్రాలు
- ఆ కేంద్రాల్లో ఉండే సిబ్బంది అర్హతలు..అనుభవం ఏమిటో చెప్పాలి
- కోర్టులో ఫైళ్లు కొట్టేసినప్పుడు తనను ఎవరూ ప్రశ్నించలేదన్న ధైర్యంతోనే కాకాణి అలవోకగా అసెంబ్లీలో అసత్యాలు చెప్పాడు



అమరావతి చైతన్యరథం: శాసనసభ సాక్షిగా వ్యవసాయమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవాస్తవాలు చెప్పి ఆత్మస్తుతి, పరనిందకే పరిమితమయ్యాడని టీడీపీ నేత, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి వ్యవసాయ రంగానికి, రైతులకు ఎంతో మేలు చేశాడంటున్న మంత్రికి ఏమాత్రం కనీస అవగాహన, పరిజ్ఞానమున్నా... టీడీపీ విసిరే సవాల్‌ను స్వీకరించాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో రైతాంగానికి, వ్యవసాయ రంగానికి ఒనగూరిన ప్రయోజనాలపై బహిరంగ చర్చకు వచ్చే ధైర్యం మంత్రికి ఉందా అని సవాల్ విసిరారు.

తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి ధాతులోప నివారణకు అవసరమైన సూక్ష్మపోషకాల్ని కూడా ఉచితంగా అందించింది. భూమిలోని ధాతు లోపాన్ని గుర్తించి దానిని అధిగమిస్తేనే మంచి దిగుబడులు వస్తాయని నాడు చంద్ర బాబు భావించారు. అదేవిధంగా ఈ నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఒక్క ఎకరంలోనైనా ఉచితంగా భూసార పరీక్షలు జరిపించి, ధాతులోప నివారణకు ఏవైనా చర్యలు తీసుకున్నాడా? బీడు భూములు, కొండ భూములతో పాటు, వాగులు, వంకల్లో నిరుపయోగంగా ఉన్న భూముల్ని సాగులోకి తీసుకురావడం కోసం నాడు టీడీపీ ప్రభుత్వం రైతులకు అవసరమైన ట్రాక్టర్లు, ఇతర యంత్రపరికరాలు సబ్సిడీపై అందించింది. తన నాలుగేళ్ల పాలనలో జగన్ రెడ్డి అదేవిధంగా రైతులకు ఎలాంటి పరికరాలు..యంత్రాలు అందించి..ఎన్ని ఎకరాలు కొత్తగా సాగులోకి తీసుకొచ్చాడో మంత్రి కాకాణి చెప్పగలడా? ఈ ప్రభుత్వం రైతుల్ని కొన్ని గ్రూపులుగా ఏర్పాటుచేసి ఇచ్చామంటున్న పరికరాలు ఎక్కడైనా పని చేస్తున్నాయా అని శ్రీనివాసరెడ్డి నిలదీశారు.

### జగన్ రెడ్డి పాలనలో ఒక్క ఎకరాకు కొత్తగా నీరందించినట్టు కాకాణి నిరూపిస్తాడా?

నీటి వనరుల కల్పనలో భాగంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం టీడీపీ ప్రభుత్వం రూ.68వేల కోట్లు కేటాయించి వాటిలో రూ.64 వేల కోట్లు ఖర్చుపెట్టింది. ప్రాధాన్యతా క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 23 సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసింది. 32 లక్షల ఎకరాలు స్థిరీకరించడంతో పాటు, 7 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఎకరాకు అదనంగా నీరిచ్చారా? ఒక్కటంటే ఒక్క ప్రాజెక్ట్ ను అయినా మొత్తం పునాది దశనుంచి నిర్మించి ప్రారంభించారా? సాగునీటి పారుదల రంగానికి నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం కేవలం రూ.22వేల కోట్లు మాత్రమే కేటాయించింది. ఆ సొమ్ముని కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కంపెనీ అయిన పీ.ఎల్.ఆర్ లాంటి సంస్థలకు దోచిపెట్టడానికే కేటాయించారు తప్ప, ఎక్కడా కనీసం టీడీపీ ప్రభుత్వంలో తవ్విన కాలువల్లో పూడిక కూడా తీయించలేదని శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

### ఎన్ని ఎకరాల్లో బోర్లు వేయించి...ఎందరికి ఉచితంగా మోటార్లు, విద్యుత్ కనెక్షన్ అందించారో చెప్పగలవా

ఎన్టీఆర్ జలసిరి పథకం కింద చంద్రబాబు ప్రభుత్వం, రాష్ట్రంలో ఎన్ని బోర్లు వేయించి, ఎన్నింటికి మోటార్లు బిగించి, సోలార్ కనెక్షన్లు ఇచ్చిందో మేం ఆధారాలతో సహా నిరూపించగలం. అదే విధంగా వైఎస్సార్ జలకళ పథకంతో జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఎందరు రైతుల్ని ఉద్ధరించాడో కాకాణి చెప్పాలి. బోర్ వెల్స్ వాహనాలు, రిగ్ మిషన్లకు వైసీపీ రంగులేసి, తమ్మినేని సీతారామ్ రియల్ ఎస్టేట్ భూముల్లో బోర్లు వేశారు తప్ప, రాష్ట్రంలో ఎక్కడా ఒక రైతు భూమిలో ఒక్క బోర్ వేసింది లేదు. ఎన్ని బోర్లు వేయించి, ఎన్నింటికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి, ఎందరు రైతుల పొలాల్లో వైఎస్సార్ జలకళ పథకం ద్వారా నీళు పారించారో కాకాణి చెప్పగలడా? విద్యుత్ సౌకర్యం లేని చోట ఎన్ని రైతుల బోర్లకు సోలార్ ప్యానెళ్లు బిగించారో చెప్పగలడా? ఈ ప్రభుత్వాన్ని నమ్మి బోర్లు వేసిన పాపానికి బోర్ వెల్స్ యజమానాలు చివరకు రాష్ట్రం వదిలి పారిపోయారని నీకు తెలియదా కాకాణి?

రాష్ట్రంలో రైతులు సొంతంగా బోర్లు వేయించుకొని దాదాపు 18,57,000 పంపు సెట్లకు సొంత డబ్బుతో విద్యుత్ కనెక్షన్ పొంది వారి పొలాలకు నీళ్లు పారించుకుంటున్నారు. ఆ విధంగా దాదాపు 30లక్షల ఎకరాలకుపైగా నీరు అందుతోంది. ఆ విధంగా తక్కువగా లభించే నీటితోనే ఎక్కువ భూమి సాగులోకి రావాలని టీడీపీ ప్రభుత్వం రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ విధానం అందుబాటులోకి తెచ్చింది. డ్రిప్, స్ప్రింక్లర్ విధానం దేశంలోనే సమర్థవంతంగా అమలుచేసిన రాష్ట్రంగా టీడీపీ ప్రభుత్వంలో ఏపీ గుర్తింపు పొందింది. ఆ విధానంతో అదనంగా 10లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. టీడీపీ ప్రభుత్వం రైతులకు అందించిన డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థ మొత్తం వైసీపీ ప్రభుత్వంలో పనికి రాకుండా పోయింది నిజం కాదా కాకాణి? సజ్జల రామకృష్ణారెడ్డికి డ్రిప్ పైపులు తయారు చేసే కంపెనీ ఉందని దానికి మేలు చేయడం కోసం ఈ మధ్యనే కాస్త హడావుడి చేశారు తప్ప, ఎక్కడా ఒక్క రైతుకి కొత్తగా అంగుళం పైపు ముక్క ఇచ్చింది లేదు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ రెడ్డి తన నాలుగేళ్ల పాలనలో సీమలోని రైతులకు ఎన్ని ఎకరాలకు డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టమ్ అందుబాటులోకి తీసుకొచ్చాడో కాకాణి చెప్పాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

### రైతులకు ద్రోహం చేయాలన్న లక్ష్యంతో జగన్ రెడ్డి ఇచ్చిన జీవోల సంగతేమిటి

జీవోనెం -22 ద్వారా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియను తీసుకొచ్చింది జగన్ రెడ్డి కాదా కాకాణి? రైతులకి నష్టం కలిగించేలా జీవోనెం - 99 తీసుకొచ్చి, రైతులకు అందాల్సిన రూ.8 వేలకోట్ల రుణమాఫీ సొమ్ము (టీడీపీప్రభుత్వం విడుదల చేసిన సొమ్ము) వారికి దక్కకుండా చేసింది జగన్ రెడ్డి కాదా? జీవో నెం - 464 తో సున్నా వడ్డీ పథకం పరిమితిని మూడు లక్షల నుంచి కేవలం రూ.1లక్షలోపు రుణం తీసుకునే వారికే పరిమితం చేసిన దుర్మార్గపు చరిత్ర మీ ప్రభుత్వానిది కాదా? జీవో నెం - 96తో కౌలురైతులకు కులాన్ని అపాదించి వారి నోట్లో మట్టికొట్టింది జగన్ రెడ్డి సర్కార్ కాదా? ఇలాంటి దారుణాల గురించి అసెంబ్లీలో చెప్పకుండా రైతుల్ని, వ్యవసాయాన్ని జగన్ రెడ్డి ఉద్ధరించాడని చెప్పడానికి కాకాణి సిగ్గుందా అని శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు

### రూ. 4007 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తే, జగన్ రెడ్డి ఇచ్చింది రూ. 1900 కోట్లు మాత్రమే

టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు రూ.4007 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ అందిస్తే, జగన్ రెడ్డి నాలుగేళ్లలో చచ్చీ చెడి ఇచ్చిన ఇన్ పుట్ సబ్సిడీ కేవలం రూ.1900 కోట్లు. ఇంత తక్కువ మొత్తం ఇచ్చి, రైతుల్ని ఆదుకున్నామని కాకాణి చెప్పడం నిజంగా సిగ్గుచేటు . గోదావరి జిల్లాల్లో వరి రైతులు అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోతే వారికి ఈ ప్రభుత్వం రూపాయి ఇచ్చింది లేదు. మాండూస్ తుఫాన్‌తో ధాన్యం తడిచి మొలకలు వస్తే.. తమను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు మంత్రి కారుమూరికి చెబితే, వర్షాలొస్తే ప్రభుత్వం ఏం చేస్తుందని రైతుల్ని వెర్రిపప్పలని హేళనగా మాట్లాడింది నిజం కాదా? మంత్రి కాకాణి అయినా.. అంతకు ముందన్న మంత్రి కన్న బాబు అయినా.. జగన్ రెడ్డి అయినా బటన్ నొక్కిన ప్రతిసారీ పంటలబీమా సొమ్ము రైతులందరికీ వచ్చినట్టు నిరూపించగలరా? 2022 జూన్లో జగన్ రెడ్డి పంటల బీమా పథకం చెల్లింపుల కోసమని రూ.2917 కోట్ల సొమ్ముకు సంబంధించి బటన్ నొక్కితే, ఆ సొమ్ము ఇప్పటికీ రైతుల ఖాతాల్లోకి చేరలేదన్నది వాస్తవం కాదా అని శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

### ఒక్కరైతుకైనా అన్ని వాయిదాలు సక్రమంగా అందినట్టు కాకాణి నిరూపించగలడా?

రైతు భరోసా కింద ప్రతి రైతుకి ఏటా రూ.12,500లు ఇస్తానన్న జగన్ రెడ్డి, కేవలం రూ.7,500లు మాత్రమే ఇస్తున్నది నిజంకాదా? ఆ సొమ్ముకూడా అందరికీ కాకుండా కొందరికే ఇస్తున్నది నిజంకాదా? 52 లక్షల పైచిలుకు రైతులకు పీఎం కిసాన్.. రైతు భరోసా సొమ్ము ఇచ్చామని అసెంబ్లీలో కాకాణే చెప్పాడు. మరి కేంద్ర ప్రభుత్వమేమో ఏపీలో పీఎం కిసాన్ యోజన కింద 32 లక్షల మంది రైతులకే ఇస్తున్నట్టు చెప్పింది. వైసీపీ ప్రభుత్వం 52,57,000 రైతులకు పీఎం కిసాన్.. రైతుభరోసా సాయం అందిస్తున్నట్టు నిరూపించే దమ్ము ధైర్యం నీకున్నాయా కాకాణి? కోర్టుల్లో ఫైళ్లు దొంగతనం చేసిన దానికంటే తేలిగ్గా మంత్రి కాకాణి తనని ఎవరు ప్రశ్నిస్తారులే అన్న ధైర్యంతో అసెంబ్లీలో అలవోకగా అబద్ధాలు చెప్పాడు. పీఎం కిసాన్ - రైతు భరోసా సొమ్ము ఒక్క రైతుకైనా అన్ని వాయిదాల సొమ్ము మొత్తం సక్రమంగా అందిందని కాకాణి నిరూపించగలడా? సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి నిస్సిగ్గుగా ఆ రంగంపై అబద్ధాలు, అసత్యాలు చెప్పాడు. చంద్రబాబు ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి అనేక రకాల చర్యలు తీసుకొని 2 లక్షల హెక్టార్లలో ఆక్వాసాగు అయ్యేలా చేస్తే, జగన్ రెడ్డి వచ్చాక అన్ని ధరలు పెంచి, జోన్, నాన్ జోన్ అని ఆక్వాసాగు మొత్తం నాశనం చేశాడు. జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ఆక్వాతో పాటు ఫౌల్ట్రీస్, ఫిషరీస్ సహ పాడిపరిశ్రమ కూడా దారుణంగా దెబ్బతిన్నది నిజం కాదా? లక్షలకోట్ల అప్పులు తెస్తున్న జగన్ రెడ్డి పాడి రైతులకు పశువులబీమా సొమ్ము చెల్లించలేని దుస్థితిలో ఉన్నాడు. ఒక్కో గేదెకు రూ.30వేల పరిహారం ఇస్తానని చెప్పి, రూపాయి ఇవ్వకుండా పాడిరైతుల్ని వంచించాడని శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

### చంద్రబాబు రైతులకు బోనస్ ఇస్తే, జగన్ రెడ్డి కమీషన్లు దండుకుంటున్నాడు

వ్యవసాయ రంగంతో పాటు దాని అనుబంధ రంగాలను ఆదుకోవడానికి.. వాటిని నిలబెట్టడానికి చంద్రబాబునాయుడు దూరదృష్టితో అనేక నిర్ణయాలు అమలు చేశారు. నెల్లూరులో ధాన్యం రైతులకు పుట్టికి రూ.200 బోనస్ ఇచ్చి ఆదుకున్నారు. మిర్చి రైతులు తెగుళ్లతో నష్టపోతే ప్రతి క్వింటాకు రూ.1500 అదనపు బోనస్ రైతులకు అందించారు. ఈ విధంగా శనగ... పసుపు...ఉద్యానవన రైతుల్ని నాడు టీడీపీ ప్రభుత్వం బోనస్‌లు ఇచ్చి ఆదుకుంది. ఈ ప్రభుత్వంలో జగన్ రెడ్డి తన దోపిడీకోసం బోనస్‌ల స్థానంలో కమీషన్లు తీసుకొచ్చి రైతుల్ని నిలువునా దోచేస్తున్నది నిజం కాదా. పంటలు వేయకపోయినా.. వేసినట్టు రికార్డుల్లో రాసి వైసీపీ నేతలకు ఎకరాకు రూ.90వేల లెక్కన పంట నష్టపరిహారం అందించారు. ఎవరైతే రైతు భరోసా కేంద్రాల్లో పెత్తనం చేయగలరో వారికే ప్రభుత్వం నిస్సిగ్గుగా పంట నష్టపరిహారం అందించిందని శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

### పెరిగిన రైతు ఆత్మహత్యలను ఎలా సమర్థించుకుంటారు?

ప్రకృతి ప్రభావంతో రైతులు నష్టపోవడం అనేది సహజం. దానిపై కూడా నీతిమాలిన ప్రచారం వైసీపీ వారు చేసినట్టుగా మేం చేయలేం. జగన్ రెడ్డి వచ్చాక వర్షాలు పడ్డాయంటున్న కాకాణి.. ఆయన దరిద్రం వల్లే అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, తెగుళ్లు.. పురుగులతో పాడైపోయాయని చెప్పగలడా? జగన్ రెడ్డి హయాంలో రైతులు, కౌలురైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండు, మూడు స్థానాల్లో రాష్ట్రం నిలవడాన్ని ఎలా సమర్థించుకుంటారు? రైతుల ఆత్మహత్యలపై జగన్ రెడ్డికి.. వ్యవసాయ మంత్రికి బాధ్యత లేదా? పత్తి, మిరప వంటి వాణిజ్యపంటలు తెగుళ్లు, వైరస్‌లతో దెబ్బతింటుంటే, పంటను కాపాడుకోవడానికి అప్పులుచేసి రైతులు పోరాడుతుంటే, వారిని ఆదుకోవడానికి జగన్ సర్కార్ గానీ, రాష్ట్ర వ్యవసాయశాఖ గానీ నాలుగేళ్లలో ఏవైనా చర్యలు తీసుకుందా. రైతు భరోసా కేంద్రాలు వచ్చాక రైతులు సంతోషంగా ఉన్నారని చెబుతున్న కాకాణి... రైతు భరోసా కేంద్రాలు విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా ఉంటున్నాయని నిరూపించగలడా? ఆ కేంద్రాల్లో నిష్ణాతులైన , అనుభవం కలిగిన సిబ్బంది ఉన్నారని చెప్పగలడా? పంటలకు వచ్చే తెగుళ్లు.. పురుగులను పోగొట్టే మందులు అడిగిన వెంటనే అందించే సిబ్బంది ఉన్నారా? రైతు భరోసా కేంద్రాలు రైతులు అడిగిన వెంటనే సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాయా? ఇవేవీ చేయనప్పుడు రైతు భరోసా కేంద్రాలు ఎందుకున్నాయో...ఎవరికి మేలుచేస్తున్నాయో కాకాణే చెప్పాలి. రైతులు పండించే ధాన్యాన్ని ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టూ కాకాణి గోవర్ధన్ రెడ్డి వయా కొడాలి నాని విధానంలో దోచిపెట్టడానికి మాత్రమే రైతుభరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయన్నది నిజం కాదా? ధాన్యం రైతులకు వైసీపీ ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని ప్రతి క్వింటాల్ ధాన్యానికి రైతు రూ.250లు నష్టపోతున్నాడని వైసీపీ ఎంపీనే రాజ్యసభలో చెప్పింది నిజం కాదా? ధాన్యం కొనుగోళ్ల కోసం వైసీపీ ప్రభుత్వం రూ.60వేల కోట్లు ఖర్చుపెట్టినట్టు కాకాణి చెప్పాడు. ఆ సొమ్ములో రూ.20వేల కోట్ల సొమ్ము వైసీపీ నేతలకోసమే లూటీ జరిగింది నిజం కాదా? ఇప్పటికైనా కాకాణి, ముఖ్యమంత్రి రైతుల విషయంలో అబద్ధాలు చెప్పడం మానుకోవాలని శ్రీనివాసరెడ్డి హితవు పలికారు.

# జగన్ చేసింది పిచ్చిపని

## చంద్రబాబు విషయంలో తెలివితక్కువగా వ్యవహరించాడని వైసీపీ వాళ్లే అంటున్నారు: రాజకుమారి

- ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలా అని అధికారపార్టీ నేతలు భయపడుతున్నారు
- భువనేశ్వరి మాటలు చాలా గొప్పగా ఉన్నాయి
- హుందాతనం, పరిణితితో కూడిన ఆమె వ్యాఖ్యలపై ప్రతి మహిళా ఆలోచించాలి



అమరావతి చైతన్యరథం: రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను యావత్ ప్రపంచం గమనిస్తోందని టీడీపీ సీనియర్ నేత, మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. చంద్ర బాబుకు ఉన్న పేరు ప్రఖ్యాతులు, ఆయనకు లభి స్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఈ ముఖ్యమంత్రి, ప్రభు త్వం తెలివితక్కువగా వ్యవహరిం చాయని విమర్శిం చారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాజమహేంద్రవరం కారాగారంలో చంద్రబాబునాయు డిని కలిసిన అనంతరం భువనేశ్వరి మాట్లాడింది విన్నాక, ప్రజలను ఆమె కలిసిన విధానం చూశాక అసలైన హుందాతనం ఎలా ఉంటుందో తెలిసింద న్నారు. ఏ నాయకుడి సతీమణి వ్యవహరించనంత గొప్పగా ఆమె మాట్లాడారు. చంద్రబాబు చాలా ధైర్యంగా.. హుందాగా ఉన్నారని, ఆయన కోసం ప్రజలు కూడా అదే విధంగా ఉండాలని ఆమె చెప్పడం ఆమెలోని పరిణితికి నిదర్శనం. ఆమె మాటలు విన్నాక మాకు కూడా చాలా శక్తి, మనోధైర్యం వచ్చింది. చంద్రబాబు నాయుడి లాంటి నాయకుడు భోజనం చేయడానికి కనీసం చిన్నబల్ల కూడా ఇవ్వలేదంటే ఈ ప్రభుత్వం ఆయనపై ఎంత కక్షతో ఉందో అర్థమవుతోందని రాజకుమారి విమర్శించారు.

### ముఖ్యమంత్రి చేసింది పిచ్చిపని అధికార పార్టీవారే అంటున్నారు

చంద్రబాబుని అరెస్ట్ చేసి 17 రోజులైనా ఈ ప్రభుత్వం సాధించిందేమీ లేదు. అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యుల్ని బయటకు పంపించిన అధికార పార్టీ సభ్యులు కుప్పిగంతులలో ముఖ్యమంత్రి భజన చేస్తున్నారు. ఎవరూ ధైర్యంగా జగన్ రెడ్డి చేసింది తప్పని చెప్పలేని దుస్థితిలో ఉన్నారు. ఈ ముఖ్యమంత్రి చేసిన పనిని సొంతపార్టీ వారే పిచ్చిచేష్టగా అభివర్ణిస్తున్నారు. జగన్ రెడ్డి చేసిందానికి మేం ప్రజలముందుకు వెళ్లలేని పరిస్థితి వచ్చిందని వైసీపీ ఎమ్మెల్యేలే వాపోతున్నారని రాజకుమారి అన్నారు.

### చంద్రబాబు మేదస్సు, ఆయన కీర్తి ప్రతిష్టలు, చేసిన అభివృద్ధి ఎప్పటికీ మరువలేం

పదిమంది దోషులు తప్పించుకున్నా ఫరవాలేదుగానీ, ఒక నిర్దోషికి శిక్ష పడకూడదనే న్యాయశాస్త్ర వ్యాఖ్యను చంద్రబాబు విషయంలో మననం చేసుకోవాలి. పదిమంది తెలివి తక్కువ వాళ్లను నిర్లక్ష్యం చేయవచ్చుగానీ, ఒక మేధావిని నిర్లక్ష్యం చేయకూడదనే నానుడి కూడా టీడీపీ అధినేతకు అతికినట్టు సరిపోతుంది. చంద్రబాబు నాయుడి మేధస్సు, ఆయన కీర్తి ప్రతిష్టలు, ముఖ్యమంత్రిగా ఆయన చేసిన అభివృద్ధిని ఎప్పటికీ మరిచిపోలేం. హైటెక్ సిటీ నిర్మాణంతో ఆయన కీర్తి ఆకాశాన్నే అంటిందని చెప్పాలి.

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినట్టే రాజధాని లేని రాష్ట్రాన్ని వృద్ధి లోకి తీసుకురావాలని చంద్రబాబు సంకల్పించారు. ప్రజా రాజధాని అమరావతికి శ్రీకారం చుట్టారు. పోలవరం ప్రాజెక్ట్ ను 72శాతం పూర్తిచే శారు. అంతా సాఫీగా జరుగుతుందను కుంటున్న సమ యంలో దురదృష్టవశాత్తూ ఈ ప్రభుత్వం రావడంతో రాష్ట్రం మొత్తం నాశనమైంది. ప్రజలంతా ఎప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయి తమ సమస్యలు పరిష్కరిస్తారా అని వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని రాజకుమారి అన్నారు.

### ఇంగితజ్ఞానం ఉన్నవారెవరూ మరలా జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుకోరు

అసెంబ్లీలో వైసీపీ మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. మరలా జగన్ రెడ్డి రావాలనడం వారి అజ్ఞానమే. అమ్మఒడిని అయ్య బుడ్డిగా మార్చాడు... నిత్యావసరాలు సహా అన్ని ధరలు పెంచేశాడు. ఇలాంటి ముఖ్యమంత్రి మరలా రావాలని ఇంగితజ్ఞానమున్న వారు ఎవరూ కోరుకోరు. చంద్ర బాబుని అక్రమంగా అరెస్ట్ చేసి 17 రోజులైనా ఆయన తప్పు చేశాడని నిరూపించలేకపోయారు. అయినా సిగ్గు లేకుండా పవిత్రమైన అసెంబ్లీలో కారుకూతలు కూస్తు న్నారు. ప్రజలంతా చంద్రబాబుకు మద్దతుగా రోడ్లెక్కుతుంటే పోలీసులతో వారిని అణచివేయాలని చూస్తున్నారు. చంద్రబాబు దోషి అని నిరూపించలేక.. నిర్దోషిగా వదిలిపెట్టలేక ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి సతమతమవుతున్నారు. ముఖ్యమంత్రి ఎన్నిచేసినా... చంద్రబాబుకి చిన్న అవినీతి మరక కూడా అంటించలేదు. లోకేశ్ పారిపోయాడంటున్న వారు.. సింహం త్వరలోనే జూలు విదిలించి బయటకు వస్తుందని తెలుసుకుంటే మంచిది. టీడీపీ యువనేత ధాటికి తట్టుకోలేకనే ఈ ప్రభుత్వం యువగళం యాత్రను అడ్డుకోవడానికి చేయాల్సిన కుట్రలన్నీ చేసింది. ఉభయ తెలుగురాష్ట్రాలతో పాటు ప్రపంచం మొత్తం చంద్రబాబుకి అండగా ఉందని తెలుసుకోండి. మహిళలంతా భువనేశ్వరి పిలుపునకు స్పందించి, రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం, చంద్రబాబుని విడుదలచేసేవరకు ఈ దుర్మార్గపు ప్రభుత్వంపై పోరాడాలని రాజకుమారి పిలుపునిచ్చారు.

# ఉద్రిక్త పరిస్థితుల నడుమ పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

- తీవ్రంగా ప్రతిఘటించిన టీడీపీ శ్రేణులు, మహిళా నేతలు
- పోలీసుల అత్యుత్సాహంతో మహిళా నేతలకు గాయాలు
- ఉరి వేసుకుంటాను కానీ దీక్ష విరమించనని పరిటాల సునీత పంతం
- చివరకు బలవంతంగా ఆస్పత్రికి తరలించి దీక్ష భగ్నం



రాప్తాడు (చైతన్యరథం): పోలీసుల అత్యుత్సాహం.. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నడుమ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నమైంది. పోలీసుల తీరును చూసి ఉరి అయినా వేసుకుంటాను కానీ దీక్ష విరమించ బోనని పరిటాల సునీత పంతం పట్టడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న బరన్ మార్ట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన అమరణ దీక్షను పోలీసులు భగ్నం చేశారు. సోమవారం ఉదయం రిలే దీక్షలో పాల్గొన్న పరిటాల సునీత.. టీడీపి అధినేత చంద్రబాబు పరిస్థితిని తలుచుకుని మెరుపు ఆమరణ దీక్షకు దిగారు. అయితే ఈ దీక్షను మంగళవారం ఉదయం పోలీసులు బలవంతంగా విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఉదయం 7.30గంటలకే వందల మంది పోలీసులు దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు మరికొందరు మహిళ నేతలు దీక్షలు చేపట్టారు. వారిని కూడా బలవంతంగా దీక్షలు విరమింపజేసే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అక్కడికి చేరుకున్న టీడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అడ్డొచ్చిన వారందరినీ లాఠీఛార్జ్ చేసి అరెస్టు చేసుకుంటూ పోలీసులు అక్కడి నుంచి తరలించారు. చివరకు మాజీ మంత్రి పరిటాల సునీత తో పాటు కొందరు మహిళా నేతలు ఉండిపోయారు. అయితే సరైన ఉమెన్ ఫోర్సు లేకుండానే వారితో దీక్ష విరమించాలని పోలీసులు మొండిగా వాదించారు. దీంతో పరిటాల సునీత ఆగ్రహంతో ఉరి అయినా వేసుకుంటాం కానీ దీక్ష విరమించమని చంద్రబాబు కోసం ప్రాణ త్యాగమైనా చేస్తామన్నారు. చివరకు మహిళా పోలీసుల ద్వారా పరిటాల సునీతను బలవంతంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలకు సహకరించకుండా దీక్ష చేస్తానని పరిటాల సునీత తేల్చి చెప్పారు. దీంతో అక్కడ కూడా చాలా సేపు వాగ్వాదం జరిగింది చివరకు ఆమెకు లో-బిపి ఉండడంతో బలవంతంగా వైద్య చికిత్సలు అందించారు. మరోవైపు పోలీసుల బలవంతపు అరెస్టులతో పలువురు మహిళా నేతలకు గాయాలయ్యాయి. ఒక మహిళకు వేలు విరిగింది. పోలీసులు వ్యవహరించిన తీరు మీద మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఇంత అత్యుత్సాహం ఎందుకని ప్రశ్నించారు. తన ఆరోగ్యం బాగుందని చెబుతున్నప్పటికీ ఇలా మహిళా పోలీసులు లేకుండా దౌర్జన్యంగా దీక్షలు విరమింపజేశారని ఫైర్ అయ్యారు. ఒకానొక సందర్భంలో టీడీపీ అధినేత చంద్రబాబును తలుచుకుని కన్నీరు పెట్టుకున్నారు. చంద్రబాబు కోసం అవసరమైతే మేము ప్రాణ త్యాగం చేస్తామని ఇక్కడితో మా పోరాటాలు ఆగమని ఆమె తేల్చి చెప్పారు...







### అధికారంలోకి వస్తున్నాం.. అందరి లెక్కలు తెలుస్తాం

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తెలుగుదేశం పార్టీని ఒక శత్రువుగా చూస్తుందంటూ మాజీ మంత్రులు కాల్వ శ్రీనివాసులు, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, పరిటాల శ్రీరామ్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్షను భగ్నం చేయడంపై వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి పరిటాల సునీతను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు దీక్ష భగ్నం చేసిన తీరును వారు తెలుసుకొని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ పర్మినెంట్ గా ఏపీకి ముఖ్యమంత్రిగా ఉంటారన్న ఉద్దేశంతో పోలీసులు ఉన్నారని ధ్వజమెత్తారు. మహిళలని కూడా చూడకుండా వారిని ఇష్టానుసారంగా తిడుతూ లాక్కెళ్ళిన తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక అసాంఘిక శక్తి రాజ్యమేలుతున్నట్టుగా పరిస్థితి ఉందన్నారు. అడుగడుగునా ప్రజా హక్కులు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థ గుర్తుపెట్టుకోవాల్సింది ఒక్కటేనని రానున్న ఆరు నెలల లోపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ తర్వాత ఎవరి పరిస్థితి ఏంటో ఊహించుకోవాలని హెచ్చరించారు.

# అమరావతిపై పగబట్టిన జగన్‌కు కాగ్ వాతలు !

రాజధాని అమరావతి విషయంలో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కాగ్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. అయిదుకోట్ల ఆంధ్రుల ఆశల రాజధాని అమరావతిని సియం జగన్ రెడ్డి నాశనం చెయ్యడానికి ఎంత కక్షపూరితంగా వ్యవహరించారో, ఎలా సర్వ నాశనం చేశారో భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక వాస్తవాలు బయట పెట్టింది. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు అన్ని నిలిపివేయడంతో గతప్రభుత్వం అక్కడ మౌలికసదుపాయాలపై ఖర్చు పెట్టిన వేలకోట్లు వృధా అయినట్లు వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి సాయం చెయ్యాలని కేంద్రాన్ని ఒక్కసారి కూడా అడగలేదని, గత ప్రభుత్వం హయాంలో పంపిన డీపీఆర్‌లలో కొన్ని సవరణలు చేసి పంపాలని కేంద్రం ప్రభుత్వం 2019లోనే సూచించినా స్పందించలేదని, చివరకు నీతి ఆయోగ్ గుర్తు చేస్తే 2022లో జూన్‌లో స్పందించిందని, జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాజధాని నిర్మాణానికి కేంద్రం నుండి సాయం అందలేదని కాగ్ వాతలు పెట్టింది. ప్రజావేదికను కూల్చివేయడం వల్ల రూ.11.91కోట్లు, అంబెద్కర్ స్మృతి వనం ప్రాజెక్టును నిలిపి వెయ్యడంతో రూ.44.61 కోట్లు వృధా అయ్యాయని కాగ్ నివేదిక తెలిపింది. జగన్ ప్రభుత్వం రాజాధాని నిర్మాణాన్ని నిలిపివెయ్యడంతో రాజధానికి భూ సమీకరణలో స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు జరిగిన నష్టాన్ని కాగ్ వెల్లడించింది. జగన్ ప్రభుత్వం తుచ్ఛ రాజకీయంతో అమరావతిని నాశనం చేశారు. అమరావతి అద్భుత ప్రగతి సాధిస్తుందని అయిదు కోట్ల ప్రజల కన్న కలలు కల్లలు అయ్యాయి. అంతర్జాతీయ అవనిపై అమరావతి వెలుగొందుతుందని ఆశ పడిన అయిదు కోట్ల ఆంధ్రుల జీవితాలు అంధకారం అయ్యాయి. అమరావతి రాజధాని అంశంపై అయిదు కోట్ల ప్రజలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దారుణంగా దగా చేసింది. అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన అన్నదాతలు ఆర్తనాధా లు చేస్తూ దిక్కులు పిక్కటిల్లేలా ఘోషిస్తున్నారు. కన్నీటి మడుగులో నవ్యాంధ్ర ఈదు లాడుతుంది. మూడు రాజధానులను తెరపైకి తెచ్చి రాష్ట్ర ప్రజల భవిష్యత్‌తో ఆడుకొంటున్నారు. వాస్తవ విరుద్ధమైన, ఆచరణ సాధ్యంకాని నమూ నాను వైసీపీ తప్ప మిగిలిన పార్టీలన్నీ వ్యతిరేకిస్తు న్నాయి. మెజారిటీ ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వికేంద్రీకరణ పేరుతో ఆంధ్రప్రదేశ్ విచ్ఛిన్నం చెయ్య డానికి పూనుకొన్నారు. ప్రజలు గుడ్డిగా నమ్మి ఓట్లేసి గెలిపించిన పార్టినే ఈ పాపానికి ఓడిగట్టింది. 33వేల ఎకరాలు భూములిచ్చిన 29వేల మంది రైతుల జీవితాలను బలిపెట్టారు. అమరావతిపై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, ఎందరు శత్రువులు కలిసి నిలబడకుండా పడగొట్టారు. రాజధాని లేని రాష్ట్రంపై పగవాడికైనా సానుభూతి కలుగుతుంది. కానీ కుళ్ళు రాజకీయంతో సొంత పాలకులే రాజధానిపై బస్మాసుర హస్తం పెట్టారు. అమరావతిలో రాజధాని ఏర్పాటు చేస్తే చంద్రబాబుకి పేరు వస్తుందన్న అక్కసు, దుర్బుద్ధితోనే ఈ వికృత రాజకీయానికి పూనుకొన్నారు. ఏ రాష్ట్రంలో అన్నా ఇంత ద్వేషం,ఈర్ష్య,కుళ్ళు రాజకీయం వున్నదా? విజ్ఞత, రాజనీతజ్ఞత, భాధ్యత లేని మరుగుజ్జు నాయకలకు, స్వార్ధ పాలకులకు అధికారం అప్పగించి ఆంధ్రులు అగమయ్యారు. ఆంధ్రప్రదేశ్ భ్రష్టు పట్టించాలనే అమరావతిపై కక్షగట్టి, పడగొట్టారు, నవ్యాంధ్రా కోలుకుంటె కష్టమన్న దుర్బుద్ధి, కుట్రతో, ముప్పేట దాడి చేసి అమరావతికి మరణ శాసనం చేశారు.

ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దయనీయ పరిస్థితిలోకి నేట్టారు. రాష్ట్రం,ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు. మీకు మీ ప్రయోజనమే ముఖ్యం అన్న విధంగా పరిపాలన సాగిస్తున్నారు. రాజధాని అమరావతి ఒక నాయకుడి కలల రూపంగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందడాన్ని భరించలేక రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇవ్వడానికి వెనకాడని జగన్ రెడ్డి పదవిలో వుండటానికి అర్హులైనా? మీ రాజకీయ పైత్యప్రకోపం ఆంధ్రప్రదేశ్ భవితను బలిపీఠం మీదకు నేట్టింది. తానిచ్చింది వరం, పెట్టింది శాపం అన్న నియంతృత్వ ధోరణితో చట్ట బద్దంగా సాగుతున్న రాజధాని నిర్మాణ మహాక్రతువును ఒక్క పెట్టున కాల దన్నిన వైనం రాష్ట్ర ప్రజలను నిచ్ఛేష్టులను చేసింది. అమరావతికి అన్యాయం చెయ్యడం లేదు మిగిలిన ప్రాంతాలకు న్యాయం చేస్తున్నామన్న కపట నాటకంతో అమరావతికి మరణ శాసనం రాశారు. 2019 నుండి అమరావతికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని కాగ్ నిర్ధారించింది. రాజధాని నగర అభివృద్ధిపై విధానపరమైన మార్పు కారణంగా 55 ప్యాకేజిలపై అనిశ్చితి నెలకొందని పేర్కొంది. 2019 నుంచి నిర్ణయించిన ప్రణాళిక కోసం కనీసం బడ్జెట్ సహకారం అందించేందుకు కూడా ప్రయత్నం జరగలేదని కాగ్ పేర్కొంది. రూ.33,476 కోట్లు రుణంగా సమీకరించుకోవాల్సి ఉండగా, కేవలం రూ.8,540 కోట్లు మాత్రమే సమీకరించుకున్నారని, ప్రభుత్వ విధానం మారిన ఫలితంగా 2019 నుంచి కాలపరిమితి లేకుండా ఉన్న 55 ప్యాకేజిల ఒప్పందాలపై అనిశ్చితి నెలకొందని కాగ్ తెలిపింది. 55 ప్యాకేజి పనులు పూర్తి చేసేందుకు రూ.28,048 కోట్లు కావాల్సిఉందని పేర్కొంది. వీటి భూసమీకరణకు 2,245 కోట్ల రూపాయలు సిఆర్‌డిఏ వ్యయం చేసిందని, ఇలా సేకరించిన భూమి అంతా నిరుపయోగంగా పడి ఉందని విమర్శించింది. సమీకరించిన భూమిలో మౌళికాభివృద్ధి కోసం రూ.13,803 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం 183 కోట్లు మాత్రమే అక్టోబర్ 2021 వరకు ఖర్చు చేసినట్లు గుర్తించినట్లు కాగ్ వెల్లడించింది. దీంతో 2021 సెప్టెంబర్ వరకు 16 ప్యాకేజిల్లో నాలుగు ప్యాకేజిల్లో కేవలం 10 నుంచి 18 శాతం పురోగతి ఉన్నట్లు పేర్కొంది. మరో 12 ప్యాకేజిలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయని పేర్కొంది. అనేక ప్యాకేజిల్లో రూ.3,213 కోట్లు వ్యయం చేసినా ఆ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని కాగ్ ఆక్షేపించింది. మరో రూ.270 కోట్లతో పైపులు కొనుగోలు చేసినా అవి నిరుపయోగంగా పడి ఉన్నాయని, దీంతో ఆ వ్యయం నిష్ఫలమైందని కాగ్ ఆక్షేపించింది. రహదారుల నిర్మాణంలోనూ నిష్ఫల వ్యయం కనిపించిందిని కాగ్ ఆరోపించింది. ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉన్న సీడ్ యాక్సెస్ రహదారిని భవిష్యత్తు ట్రాఫిక్‌కు అనుగుణంగా తొమ్మిది లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని భావించి విస్తరణ పనులు ప్రారంభించారని, అయితే భూసేకణ సమస్య కారణంగా 44 కోట్లు వ్యయం అనాలోచితంగా చేసినట్టయిందని కాగ్ పేర్కొంది. ప్రభుత్వ భవనాలకు సంబంధించి 19 ప్యాకేజిల్లో 6,848 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రెండు ప్యాకేజిల్లో 527 కోట్లుతో పనులు పూర్తయ్యా యని, మిగిలిన 17 ప్యాకేజిల్లో 1,505 కోట్లు వ్యయం చేశారని, అవి పూర్తి కాలేదని కాగ్ పేర్కొంది.

వైసీపీ అధికారంలోకి రాగానే అమరావతిపై విషం కక్కి రెక్కలు విరిశారు. అమరావతి స్వయం ప్రాధారిత ప్రాజెక్టు. ప్రభుత్వ భవనాలు, మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, పార్కులు, పరిశ్రమలకు భూ కేటాయింపులు పోగా ప్రభుత్వం వద్ద 10 వేల ఎకరాలు ఉంటుంది. దీన్ని దశల వారీగా విక్రయిస్తే రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. ఈ నిధుల్ని వెనకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి వినియోగించుకునే అవకాశం ఉండేది. సింగపూర్ కన్సార్టియం ఒప్పందాలు కొనసాగి రాష్ట్రానికి 130 సంస్థలు వచ్చి ఉంటే 12.50 లక్షల ఉద్యోగాలు యువతకు లభించేవి. 2050 నాటకి 20 లక్షల మంది ఉద్యోగాలు పొందేవారు. స్వార్ధరాజకీయం అమరావతి రాజధానికే కాదు, ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకి శాపంగా మారింది. రాజధాని సమస్య ఒక్క 29 గ్రామాల రైతులు, రైతు కూలీలదే కాదు. 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ ముడిపడిన సమస్య. రాజధాని నిలిపివేయడం వల్ల ఎక్కువగా నష్టపోయేది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలేనని చెప్పాలి. ఇప్పటికే రాజధాని ప్రాంతంలో విట్, ఎస్ఆర్ఎం, అమృతమయి యూనివర్సిటీలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎయిమ్స్, కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం మొదలైనవి పూర్తయినవి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉద్యోగుల గృహసముదాయాలు 70 శాతం పూర్తయ్యాయి. దేశంలోనే గ్రీన్ ఫీల్డ్ సిటీగా అవతరించబోతున్న తొలిప్రాంతం. సీడ్ యాక్సిస్ రోడ్డుతో పాటు 34 రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.15వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయి. మరో రూ.30వేల కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. శాసనసభ, శాసనమండలి సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. సచివాలయం, కోర్టులు పనిచేస్తున్నాయి. రాజాధాని నిర్మాణం నిలిపివేయ్యకుండా ఉంటే సంపద సృష్టించే కల్పవృక్షంగా రాజధాని మారి ఉండేది. ఇప్పటికే పరిశ్రమలు తరలిపోయి సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. సంపద సృష్టి లేకపోవడంతో ఆదాయం కూడా లేకపోయింది. అమరావతి ఆగిపోవడంతో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు లాభదాయకంగా మారింది. నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్ అక్కడ బాగా అభివృద్ధి చెంది ఆయా రాష్ట్రాలకు ఆదాయం పెరిగింది. రాజధానిని సాక్షాత్తు ముఖ్యమంత్రే కావాలని నిలిపివేశారు. పాలకుడు మారిన ప్రతిసారీ రాజధాని మార్చుకుంటూ పోతే జరిగేది అభివృద్ధి కాదు. విచ్ఛిన్నం, వినాశనం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని రాజకీయ వికృత క్రీడ. ఇదొక చారిత్రక తప్పిదం. జగన్ అమరావతిని కొనసాగించి ఉంటే రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసి ఉండేది కాదు. రాష్ట్ర ఆదాయానికి ఈ ప్రాంతం తలమానికంగా మారుతున్న తరుణంలో ఆయన వ్యక్తిగత, రాజకీయ కారణాలతో ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేశారు.

ఏది ఏమైనా రాజధానుల పేరుతో ఆడిన అబద్ధాలు, అర్ధసత్యాలు, అబాండాలు, రాజకీయ నాటకాలు జగన్ ప్రభుత్వ నగ్నత్వం కాగ్ భయపెట్టింది. నవ్యాంధ్రా రాజధానిగా అమరావతి రూపు దిద్దుకొనే శుభ తరుణంలో సీయం జగన్‌రెడ్డి వాస్తవాలు వక్రీకరించి సంకుచిత వాదనలతో, స్వార్ధ బుద్ధితో, అక్కసుతో, కుల, ప్రాంత బేదాలను సృష్టించి ప్రమాదకర రాజకీయ క్రీడను ఆరంభించి పసలేని, పనికి మాలిన వాదనలు ప్రజలు ఇప్పటికైనా అర్ధం చేసుకోవాలి. సమస్యలు చుట్టు ముట్టినప్పుడు, అజ్ఞానం రాజ్యమెలుతున్నప్పుడు మేధావుల మౌనం అత్యంత ప్రమాదకరం. కావునా రాష్ట్రానికి, సమాజానికి నష్టం జరుగుతున్నప్పుడు ఏది మంచో, ఏది చేడో చెప్పాల్సిన భాధ్యత మేధావులపై కూడా వుంది. తెలుగువారి క్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోరుకొనేవారు రాజధాని అమరావతిపై ఇప్పటికైనా స్పందించాలి.

## చంద్రబాబు ఉమ్మడి ఏపీకి 9 ఏళ్లు సీఎంగా చేశారు

### హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని అసెంబ్లీలో మీ నేతలే చెప్పారు - హైదరాబాద్‌లో ర్యాలీలు ఎందుకు అన్న కేటీఆర్‌కు నెటిజన్ల కౌంటర్

హైదరాబాద్: టీడీపీ ఏపీలోనే కాదని.. తెలంగాణలో కూడా ఉందని పలువురు నెటిజన్‌లు మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తున్నారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 ఏళ్లు సీఎంగా చేశారని.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని కామెంట్లు పెడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలంగాణ వ్యాప్తంగా టీడీపీ అభిమానులు ర్యాలీలు చేపట్టారు. అయితే తెలంగాణ ప్రభుత్వం టీడీపీ ర్యాలీలపై ఆంక్షలు విధించింది. దీనిపై మంత్రి కేటీఆర్‌ను మీడియా ప్రశ్నించగా.. ఏపీ రాజకీయాలతో తెలంగాణ రాజకీయాలకు ఏం సంబంధం అని సమాధానం ఇచ్చారు. ఇక్కడ ర్యాలీలు ఎందుకని.. ఏపీలో చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు. రాజమండ్రిలో భూమి బద్దలు కొట్టేలా ర్యాలీలు చేసుకోవాలని.. ఇక్కడ ఎవరు ర్యాలీలు, నిరసనలు చేపట్టినా ఊరుకునేది లేదని.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. అయితే కేటీఆర్‌కు సమాధానంగా సోషల్ మీడియాలో టీడీపీ అభిమానులు పోస్టులు పెడుతున్నారు. టీడీపీ ఏపీలోనే కాదని.. తెలంగాణలో కూడా ఉందని పలువురు నెటిజన్‌లు కౌంటర్ ఇస్తున్నారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 9 ఏళ్లు సీఎంగా చేశారని.. హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని కామెంట్లు పెడుతున్నారు. హైదరాబాద్ ఇంకా కామన్ క్యాపిటల్ అన్న సంగతి కేటీఆర్ మరిచిపోయారని గుర్తుచేస్తున్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన నేతల్లో చంద్రబాబు ముందుంటారని గతంలోనే బీఆర్ఎస్ పార్టీ నేతలు పలుమార్లు అసెంబ్లీలో కూడా ప్రస్తావించారని అంటున్నారు. ఇప్పుడు టీడీపీ కష్టకాలంలో ఉన్న సమయంలో మీకు కృతజ్ఞత లేకపోయినా ప్రజలకు ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఇంకా మాట్లాడాలంటే.. ప్రస్తుతం కేసీఆర్ పార్టీలో టీడీపీకి చెందిన చాలా మంది నేతలు ఉన్నారని.. 2019 ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. కేటీఆర్‌కు ఈ విషయం గుర్తులేదా అని నిలదీస్తున్నారు. జాతీయ పార్టీ పేరుతో ఏపీలో బీఆర్ఎస్ శాఖ ఓపెన్ చేసి సభలు పెట్టినప్పుడు.. టీడీపీ అభిమానులు ఇక్కడ శాంతియుతంగా ర్యాలీలు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం ఎలా కలుగుతుందని ప్రశ్నిస్తున్నారు. శాంతియుతంగా ఎక్కడైనా నిరసనలు, ర్యాలీలు చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని.. ఈ విషయం కేటీఆర్ తెలుసుకుంటే మంచిదని టీడీపీ అభిమానులు పోస్టులు పెడుతున్నారు.

కాగా ఏపీలో జరుగుతున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నా ఆ పార్టీలో పలువురు నేతలు ఈ అంశంపై స్పందించక తప్పడం లేదు. అటు సీఎం కేసీఆర్ సైతం చంద్రబాబు అరెస్టుపై జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నట్లు తెలుస్తోంది.

## వైఎస్ వివేకాను ఎవరు చంపారో కూడా బయటపెట్టండి

### - సినీ నిర్మాత నట్టికుమార్ సవాల్



అమరావతి/హైదరాబాద్ (చైతన్యరథం): ప్రముఖ నిర్మాత నట్టికుమార్ మరోసారి వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సీఎం జగన్ సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని ఎవరు హత్య చేశారో బయట పెట్టాలని ప్రభుత్వానికి సవాల్ విసురుతూ ఓ వీడియో విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో ఆధారాలతో సహా అరెస్ట్ చేసినట్లు ప్రభుత్వం చెబుతుంది కదా.. మరి సీఎం చినాన్న వివేకాను ఎవరు చంపారో కనిపెట్టలేక పోయిన స్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. జగన్, వైవీ సుబ్బారెడ్డి, రోజా, ది గ్రేట్ అంబటి రాంబాబు, సినిమా ఇండస్ట్రీ దేవుడు పోసాని కృష్ణమురళికి చిత్తశుద్ధి ఉంటే వివేకాను ఎవరు చంపారో బయటపెట్టండని ఛాలెంజ్ చేశారు. లేని పక్షంలో చంద్రబాబు అరెస్టును ప్రజలు నమ్మరన్నారు. వివేకా హత్య కేసు నిందితులను పట్టుకున్నప్పుడే చంద్రబాబు అరెస్టును ప్రజలు నమ్ముతారని నట్టికుమార్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినీ ఇండస్ట్రీలో అందరికంటే ముందుగా చంద్రబాబు అరెస్టును నట్టికుమార్ తీవ్రంగా ఖండించిన సంగతి తెలిసిందే. ప్రతిపక్షంలో కానీ అధికార పక్షంలో కానీ చంద్రబాబు ఏ రోజు కక్షసాధింపులు చేయలేదన్నారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన అలాంటి వ్యక్తి జైలులో ఉండకూడదని.. ఆయనపై పెట్టిన కేసులలో నిజాలు ఉన్నాయా? లేవా? అన్న అంశాలను కోర్టులు చూసుకుంటాయని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై టాలీవుడ్ స్పందించకపోడం బాధాకరమని నట్టి వాపోయారు.

# బాబుకు మద్దతుగా మేము!

## రాష్ట్రవ్యాప్తంగా 14వ రోజు కొనసాగిన టీడీపీ శ్రేణుల ఆందోళనలు













అమరావతి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణుల ఆందోళనలు 14వ రోజు కొనసాగాయి. అనంతపురం గ్రామీణం మండలం పాపంపేటలో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఉదయాన్నే దీక్ష శిబిరాన్ని చుట్టుముట్టిన పోలీసులు పరిటాలను సునీతను అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షల కోసం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పొన్నూరులో స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల పరిశీలనకు వెళ్తుండగా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో పోలీసులు, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నగరిలో గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో నగరి నుండి తిరుత్తణి వరకు పాదయాత్ర నిర్వహించారు. రాజమండ్రి రూరల్ మండలం రాజవోలు గ్రామంలో ఉన్న చెరువులో రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ అధ్వర్యంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ టిడిపి శ్రేణులు జలదీక్ష కార్యక్రమం నిర్వహించి అర్ధనగ్న ప్రదర్శనతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మీనాక్షి నాయుడు అధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రోడ్డుపైన న్యాయ దేవతను ఏర్పాటు చేసి ఈ ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టినందుకు చంద్రబాబును కాపాడాలంటూ రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో ఇంఛార్జ్ సత్యానందరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పాలన మానేసి రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేస్తున్న జగన్ దున్నపోతు నిద్రమాని మేలుకోవాలని, ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు ఆపాలని దున్నపోతుకు వినతి పత్రాన్ని సమర్పించి వినూత్న నిరసన తెలియజేశారు. దున్నపోతు లాంటి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు దేవుడా అని, ప్రజలిచ్చిన అధికారంతో నియంతలాగ ప్రవర్తిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని సత్యానందరావు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్ నుండి యర్రవరం ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర అనంతరం యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపేట నియోజకవర్గం కేశవరం గ్రామానికి చెందిన వల్లూరి శ్రీవాణి 25వ తేదీ నుండి పాదయాత్ర మొదలు పెట్టారు. రెండు జిల్లాలు పర్యటించి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ నుంచి జడ్పీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల నాగభూషణ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు డేగల కృష్ణమూర్తి, వేలూరు రంగయ్య, ఆలం వెంకట నరస నాయుడు, ముత్యాలపనాయుడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గ వాల్మీకి బోయలు ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం వాల్మీకి బోయలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో ఇంచార్జి థామస్ ఆధ్వర్యంలో చేతులకు బేడీలు వేసుకుని నిరసన తెలిపారు. మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలంలో ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి 10 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. కాకినాడ రూరల్ మండలం వలసపాకల సెంటర్ లో రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ట్రాక్టర్ లతో రైతులు వినూత్నంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం రైతులతో పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు.

ఈ నిరసన కార్యక్రమాలలో పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలువ శ్రీనివాసులు, నక్కా ఆనందబాబు, ఎండీ షరీఫ్, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్.ఎం.డి ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జ్యోతుల నవీన్, కె.ఎస్ జవహర్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణరావు, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీవి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, బీకె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



















### జగన్‌ను గద్దె దించుతాం..

# చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తాం

- ఆర్థిక నేరస్తుడైన జగన్ అవినీతిపై మాట్లాడడం సిగ్గుచేటు
- మేము సైతం అంటూ ట్రాక్టర్ల పై రైతుల వినూత్న నిరసన
- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మూర్తి



కాకినాడ (చైతన్యరథం): ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే, ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి విపక్ష నేతలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ...మంగళవారం కాకినాడ రూరల్ వలసపాకల సెంటర్ లో 12వ రోజు వినూత్నంగా ట్రాక్టర్ లు, రైతులతో రిలే నిరాహార దీక్ష, ట్రాక్టర్ల తో ర్యాలీ చేపట్టారు. అనంతరం రైతులతో పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెదేపా అధినేత చంద్రబాబు 45 ఏళ్లుగా మచ్చలేని, నిజాయితీగా ఉన్న వ్యక్తిని జైలు పాలు చేయడం బాధాకరమని, విడుదలయ్యేదకా జగన్ పై పోరాటం కొనసాగుతుందని అన్నారు. జగన్ రూ.43 వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసినట్లు సిబిఐ తేల్చిందని అలాంటి నేరస్తుడు అవినీతిపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి తన సొంత రాజ్యాంగ అమలు చేస్తున్నారని శాంతియుతంగా చేపట్టే నిరసనలు పాదయాత్ర లను అడ్డుకుంటూ నియంత పాలనను తలపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇంతటి దుర్మార్గమైన పాలన ఎన్నడూ చూడలేదన్నారు. గత ప్రభుత్వంలో రైతు పక్షపాతిగా తెలుగు దేశం ప్రభుత్వం పనిచేసిందని అన్నారు. అందుకే మేము సైతం అంటూ రైతాంగం సైతం తమ నిరసన తెలుపడానికి వచ్చారన్నారు. దేశ విదేశాల్లో సైతం చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై పెద్ద ఎత్తున అందోళనలు, శాంతియుత నిరసనలు చేయడానికి ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తే పోలీసులతో అడ్డుకుంటున్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. నిత్యం ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం తపించే నాయకుడు అక్రమంగా అరెస్టు చేసి గత 17రోజులుగా జైల్లో పెట్టి వేధిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరాచక అవినీతి అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని ఓటుతో బుద్ధి చెప్పడానికి వేచి చూస్తున్నారని అన్నారు. అక్రమ కేసుల్లో నారా లోకేష్, ఇతర నాయకులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, రాష్ట్ర కార్యదర్శి కాళ్ల సత్తిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మట్టా ప్రకాష్ గౌడ్, బుంగ సింహాద్రి, బోళ్ల కృష్ణమోహన్, క్లస్టర్ ఇన్చార్జిలు తాతపూడి రామకృష్ణ, సరిదే నాగ హరినాథ్, గండి వెంకటేశ్వరరావు, మిరపల ప్రకాష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ జలదీక్ష

- కక్షసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబునాయుడుని అరెస్ట్
- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి నిమ్మక జయకృష్ణ



పాలకొండ (చైతన్యరథం) : అంపిలి గ్రామం నాగావళి నదిలో పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ అధ్వర్యంలో..నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ జలదీక్ష కార్యక్రమాన్ని నిర్వహిం దారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ 14వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగు తున్నాయి. నిరసనలో భాగంగా పాలకొండ నియోజకవర్గ పార్టీ శ్రేణులు నాయకులుతో నిమ్మక జయక్రిష్ణ జలదీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతూ.. కక్షసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేశారని ఆరోపించారు. కడిగిన ముత్యంలా త్వరలో ఆయన బయటకు వస్తారని పేర్కొన్నారు వైసీపీ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మేము సైతం బాబు కోసం అంటూ నినాదాలు చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పల నాయుడు, పాలకొండ టౌన్ పార్టీ అధ్యక్షులు గంట సంతోష్, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ వెన్నపు శ్రీను, మాజీ కోఆప్షన్ సభ్యులు సుంకరి అనిల్ దత్, సర్పంచులు, ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జు, యూనిట్ ఇంచార్జు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పెద్దలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో పాదయాత్ర



ప్రత్తిపాడు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్ నుండి యర్రవరం ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.

ఈ పాదయాత్రకి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. భారీ సంఖ్య లో టీడీపీ శ్రేణులు తరలి రావడం తో పాదయాత్ర సుమారు నాలుగు కిలోమీటర్లు విస్తరించింది. రోడ్డు కి ఇరువైపులా మహిళలు అడుగడుగునా నీరాజనాలతో హారతులు ఇచ్చి పాదయాత్రలో అడుగులు కలిపారు. నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పాటు జనసైనికులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, యనమల కృష్ణుడు నియోజకవర్గం జనసేన ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు మెట్ల రమణ బాబు తో పాటు కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని పాదయాత్రకు మద్దతు పలికారు. పాదయాత్ర అనంతరం యర్రవరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వరుపుల సత్య ప్రభ మీడియాతో మాట్లాడుతూ.. తమ నాయకుడు చంద్రబాబుపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ నాయకుడిని విడుదల చేసే వరకు ఉద్యమాలు చేపడుతూనే ఉంటామని తెలిపారు. కడిగిన ముత్యములా చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని తెలుపుతూ, ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమ కేసులు, అన్యాయాలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బొద్దిరెడ్డి గోపి..మూది నారాయణ స్వామి, .జ్యోతుల పెద బాబు సూతి బూరయ్య,బస్వా ప్రసాద్, కొమ్ముల కన్నబాబు, రామారావు వెన్నా శివ, అమరాది వెంకట్రావు, మురళి రాజు...పైలా సాంబశివ రావు...పర్వత సురేష్, ఐటంశెట్టి సూర్య భాస్కర్ , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



జీడీ నెల్లూరు నియోజక వర్గంలో తెదేపా అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇంచార్జి థామస్ ఆధ్వర్యంలో చేతులకు బేడీలు వేసుకుని నిరసన తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం నిరసన ర్యాలీ



ఉమ్మడి అనంతపురం (చైతన్యరథం) : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ నుంచి జడ్పీ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మరియు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల నాగభూషణ మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి వేలూరు రంగయ్య అలం వెంకట నరస నాయుడు ముత్యాలపనాయుడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేయడం అన్యాయమని ఏ తప్పు చేయని ఆయనను అన్యాయంగా 19 రోజులు డిమాండ్ పంపడం దారుణమని, మాకు వచ్చిన నిధులు 8629 కోట్లు అక్రమంగా మళ్లించడం ఇది చట్ట ఉల్లంఘన కాదా అని వారు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచులు పిట్టు వెంకటనారాయణమ్మ, యుగంధర్, నల్లప్ప, కుల్లాయప్ప నాయుడు , నర్సింగ్ మూర్తి, వీరికి సంఘీభావంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి నరసింహులు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసుల చంద్రమోహన్ టీఎన్టీయుసి ప్రధాన కార్యదర్శి బ్యాల్ల నాగేంద్ర నిట్టూరు శివాజీ భగవాన్ ఎల్లనూరు దొడ్లో రామాంజనేయులు హనుమంతు కొయ్యగురా పెద్దన్న చంద్రారాయుడు తదితరులు సంఘీభావం తెలిపి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన గాలికొదిలేసి ప్రతిపక్షాలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న జగన్

- అక్రమ అరెస్టులు ఆపాలంటూ దున్నపోతు లాంటి వైసీపీ ప్రభుత్వానికి వినతిపత్రం
- రావులపాలెం 14వ రోజు రిలే దీక్షలో సత్యానందరావు వినూత్న నిరసన



రావులపాలెం (చైతన్యరథం): ప్రజాపాలనా, రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కక్ష రాజకీయాలే జగన్ చేస్తున్నారని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బండారు సత్యానందరావు అన్నారు. చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఆదేశాలతో పద్నాలుగువ రోజు క్లస్టర్ - 2 అద్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. క్లస్టర్ - 2 లో అంకంపాలెం, మెర్లపాలెం, లొల్ల, నార్కెడిమిల్లి, ర్యాలి, కట్టుంగ, వాడపల్లి గ్రామాలకు చెందిన క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్ లు పాల్గొన్నారు. క్లస్టర్-2 ఇంఛార్జ్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్, క్లస్టర్2 ఇంఛార్జ్ కాయల జగన్నాధంల పర్యవేక్షణలో దీక్ష జరుగుతుంది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగ పాలన మానేసి రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేస్తున్న జగన్ దున్నపోతు నిద్రమాని మేలుకోవాలని అన్నారు. అందుకే జగన్ మేలుకుని ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు ఆపాలని దున్నపోతుకు వినతి పత్రాన్ని సమర్పించి సత్యానందరావు వినూత్న నిరసన తెలియజేశారు. దున్నపోతు లాంటి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు దేవుడా అని, ప్రజలిచ్చిన అధికారంతో నియంతలాగ ప్రవర్తిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీల కులు వాసిరెడ్డి రాంబాబు మరియు మాజీ యం.పి.అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు అధిక సంఖ్యలో క్లస్టర్2 గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు నిర్బంధాలతో..

# వాస్తవాలను బయటకు రాకుండా ఆపలేరు

- వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ ను సందర్శించేందుకు బయలుదేరిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్
అడ్డుకున్న పోలీసులు... పరిస్థితి ఉద్రిక్తత

పొన్నూరు (చైతన్యరథం): పోలీసు నిర్బంధాలతో వాస్తవాలను బయటకు రాకుండా ఆపలేరని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను చూడాలనుకోవడం తప్పా? అని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మండిపడ్డారు. మంగళవారం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన సిల్క్ డెవలప్మెంట్ సెంటర్‌ను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సందర్శించి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులతో అడ్డుకుంటు న్నారంటే సిల్క్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఎటువంటి అవకతవకలు జరగలేదని స్పష్ట మౌతుందన్నారు.

ప్రజలకు వాస్తవాలు తెలు స్తాయనే ఉద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డు కుంటు న్నారని, నిజాలను నిర్బంధించాలని ప్రభు త్వం భావించడం దుర్మార్గమన్నారు. కానీ వాస్తవా లు ఎంత దాచిపెట్టినా దాగవు అని, మీరు ఎంత తొక్కిపెట్టిన వాస్తవాలు ఏదో క రోజు బయటకు వస్తాయన్నారు. ఏది నిజమో... ఏది అబద్ధమో... ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, గత ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ముఖ్యమనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 46 సెంటర్లు నెలకొల్పి సుమారు నాలుగు సంవత్సరాల వ్యవధిలో 2,13,000 వేల మందికి శిక్షణ ఇచ్చి 75,000 వేల మందికిపైగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని నరేంద్రకుమార్ తెలిపారు. ఆనాడు రాజకీయాలక తీతంగా విజ్ఞాన్ యూనివర్శిటీ నందు కూడా ఒక సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సెంటర్ నుండి సుమారు 11 వేల మంది విద్యార్థులు శిక్షణ పొందగా... మరొక 11 వేల మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. ఒకమంచి సదుద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని రాజకీయకక్షతో వ్యక్తిగత స్వార్థం కోసం అక్రమంగా, అన్యాయంగా తప్పుబడుతూ చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా భవిష్యత్తు తరాలకు మేలు జరగాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే... తప్పును ఒప్పుకొని వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని విజ్ఞాన్ యూనివర్శిటీ యాజమాన్యాన్ని ధూళిపాళ్ళ నరేంద్ర కోరారు.







## న్యాయ దేవత చంద్రబాబును కాపాడాలంటూ రోడ్డుపై నిరసన

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో..



ఆదోని (చైతన్యరథం) : ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మీనాక్షీ నాయుడు ఆధ్వర్యంలో బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలకు మద్దతుగా, మాదిగ సోదరులు కూడా దీక్షలకు సంఘీ భావం తెలిపారు. 'బాబు కోసం మేము సైతం' అంటూ ఎన్టీఆర్ విగ్రహం దగ్గర రోడ్డుపైన న్యాయదేవతను ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో, దేశం లో ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టుకు జైల్లో పెట్టినందుకు న్యాయ దేవత చంద్రబాబును కాపాడాలంటూ రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. మీనాక్షీ నాయుడు ఆదోని మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ నిరసన చేస్తున్న సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారుల నాయకుడు జగన్ రెడ్డి

- పేదల కోసం తపించే చంద్రబాబుపై అక్రమ కేసు
- అరెస్టుతో టీడీపీ గెలుపును అడ్డుకోలేరంటూ వర్ల కుమార్ రాజా రిలే నిరాహార దీక్ష



పామర్రు (చైతన్యరథం) : పేదల జీవితాలను మెరుగుపరిచి, వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టాలని తాపత్రయపడే చంద్రబాబును అరెస్టు చేసి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడు. రెండున్నర సంవత్సరాలుగా స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో లొసుగులు వెతికినా పైసా అవినీతి చూపలేకపోయారు. ఆరోపణలతో కాలం నెట్టుకొస్తూ జగన్ రెడ్డి పిచ్చోడిలా వ్యవహరిస్తు న్నాడని పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పామర్రు మండలం పామర్రులోని టీడీపీ కార్యాలయంలో 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్ష చేపట్టారు. జగన్ రెడ్డి రాష్ట్రానికి శనిలా పట్టాడు. రాష్ట్రాన్ని, రాష్ట్రంలోని ప్రజల జీవితాలను బుగ్గి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. పేదల జీవితాలను బాగు చేసేందుకు తపించిన చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జగన్ రెడ్డి ఏం సాధించారని నిలదీశారు. ఎన్నికల్లో గెలిచే ధైర్యం లేక చంద్రబాబును నిర్బంధించి గెలవాలని ప్రయత్నిస్తు న్నారు. ఎన్ని కుట్రలు చేసినా జగన్ రెడ్డి అరాచకాలను తిప్పికొట్టి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధమైపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కార్యదర్శి ఈడే నాని, గొట్టిపాటి లక్ష్మీ దాస్, రాష్ట్ర బీసి సెల్ నాయకులు జన్ను శోభన్ బాబు, పార్లమెంటు తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, దోవ వేణు,రాష్ట్ర తెలుగుయువత నాయకులు పానుగంటి సందీప్, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు లాజరస్,పువ్వాడ ఉష రాణి,అధ్యక్షులు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కెదరాశిపల్లి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ జన్ను నాగ మురళి,కిరణ్,వీరంకి తులసి దాసు, బల్లిపర్రు గ్రామ సర్పంచ్ నిమ్మగడ్డ సుధాకర్, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు పరసా సుబ్రహ్మణ్యం,మంతెన రామాంజనేయులు, మట్ట వెంకటేశ్వరరావు , డెక్క వీరాంజనేయులు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు, దారం రామాంజ నేయులు, ఐటీడీపీ నాయకులు వల్లూరు రమేష్, మరీదు దుర్గ,పామర్తి వెంకయ్య నాయుడు, నూతక్కి పిచ్చేశ్వరరావు,చక్రాల రాజు, వీరంకి వెంకటేశ్వరరావు,కాకాని సుధారాణి, పద్మజ, చాట్ల పున్నమ్మ, పార్లమెంట్ తెలుగు మహిళలు, పార్లమెంటు నాయకులు,నియోజకవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జగన్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు

- గుంటూరు పశ్చిమలో కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో మంగళవారం అమరావతి రోడ్డులో నియోజకవర్గ తెలుగుయువత, తెలుగు విద్యార్థి నేతల రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా భారీ వర్షంలో సైతం దీక్షలను కొనసాగించారు. అనంతరం కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.... చంద్రబాబు అరెస్టును పార్టీలకు అతీతంగా నేతలు ఖండిస్తున్నారని, జగన్ ను నమ్మి ఏపీ ప్రజలు మోసపోయారన్నారు. జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే అందుకు జగన్‌దే బాధ్యత అన్నారు. ఏపీలో దళితులపై ఇన్ని దాడులు ఎప్పుడూ చూడలేదన్నారు. యువకులు ఆంధ్రప్రదేశ్ లో గంజాయికి బానిసలుగా తయారు చేశారన్నారు.

యువకులకు ఉద్యోగాల కింద వాలంటీర్ లుగా చేసిన ప్రచారం ఎక్కువ చేసిన ఘనత జగన్ కే చెందిదన్నారు. చంద్రబాబు లాంటి నేతలను జైలులో పెట్టి సీఎం జగన్ రాక్షసానందం పొందుతున్నారని కోవెలమూడి రవీంద్ర



ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్సీ దళిత డ్రైవర్‌ను చంపి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చి అప్పగించారన్నారు. పులివెందులలో దళిత మహిళను అత్యాచారం చేసి చంపేశారన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేయించినందుకు జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## రాష్ట్రం బాగుండాలంటే బాబు ముఖ్యమంత్రిగా ఉండాలి

- నియోజకవర్గం ఇంచార్జ్ బి.కె పార్థసారథి



పెనుకొండ (చైతన్యరథం): రొద్దం మండలం కేంద్రంలో బాబుకు మేము సైతం అంటూ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ పార్థసారథి ఆధ్వర్యం లో 14 వ రోజు రిలే నిరాహార దీక్ష పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావాలని రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు నిరాహార దీక్షలు వినూత్న ప్రదర్శనలు సంఘీభావ ర్యాలీలు చేస్తూ బాబుకు మేము సైతం అంటూ ఒక ఉద్యమ రూపంలో ప్రజలందరూ బాబుకు మద్దతు పలుకుతున్నారు అన్నారు. సైకో జగన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలిపేసి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని సాధించుకుందామంటూ పిలుపు నిచ్చారు. అనంతరం నిరాహార దీక్షలో పాల్గొన్న వారికీ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు ఈ కార్యక్రమంలో పార్థసారధి సతీమణి కమలమ్మ, తెలుగుదేశం పార్టీ మహిళానాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్‌ను మళ్లీ నమ్మితే రాష్ట్రం సర్వ నాశనమే!

- జగన్‌కు మరొక్క ఛాన్స్ ఇస్తే నిలువనీడ లేకుండా చేస్తారు
- చిలకలూరిపేటలో 14వ రోజు కొనసాగిన టీడీపీ దీక్షలు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** జగన్‌ను మళ్లీ నమ్మితే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని.. వైసీపీ బారి నుంచి ఏపీని విముక్తి చేసేందుకు జగన్‌ను తరిమికొట్టాలని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. అమరావతిలో కనీసం అంగుళం భూమి కూడా సేకరించని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఇక అనుచిత లబ్ధి, కుంభకోణానికి తావు ఎక్కడ ఉంటుందని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు, విపక్ష నేతల్ని అక్రమ కేసులతో వేధించడం, అరెస్టులు చేయడానికి జగన్ ప్రభుత్వం నడిపిస్తున్న కుతంత్రాలకు ఇది మరో ఉదాహరణ అని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణమే డ్రాఫ్ట్ పబ్లికేషన్ దశలోనే ఉందన్న విషయం వైసీపీ ప్రభుత్వానికి తెలియదా అని అయన ప్రశ్నించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో నారా లోకేశ్ పేరు చేర్చడం అత్యంత దుర్మార్గమని.. రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకార అజెండాతో వైసీపీ ప్రభుత్వం క్రిమినల్ కేసుల్లో ఇరికించి వేధింపులకు గురిచేయాలనే దురుద్దేశం తప్ప మరొకటి కాదన్నారు. సీఆర్డీఏతో సంబంధం లేని లోకేశ్‌ని నిందితుడిగా చేర్చడమంటే.. రాష్ట్రంలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇంతకంటే వేరే నిదర్శనం ఏముంటుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ చిలకలూరిపేటలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అధ్వర్యంలో పార్టీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు 14వ రోజుకు చేరాయి. మంగళవారం తెలుగు మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. మొక్కవోని దీక్షతో చంద్రబాబు విడుదలే లక్ష్యంగా టీడీపీ దీక్షలు సాగుతున్నాయి. బాబుతో నేను.. బాబు కోసం మేము అంటూ ఆ పార్టీ శ్రేణులు నినదించాయి. వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి టీడీపీ దీక్షలకు సంఘీభావం తెలుపుతున్నారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసీపీ నాయకత్వం, ముఖ్యమంత్రి జగన్ తీరుని తూర్పారబట్టారు. అతడి దొంగనాటకాలు, పాదయాత్రలో ఇచ్చిన హామీలు చూసి ఒక్కసారి అవకాశం ఇస్తేనే జగన్ రాష్ట్రాన్ని అగమాగం చేశారని, ఇప్పుడు మరొక్క ఛాన్స్ అన్న మాట నమ్మితే నిలువనీడ కూడా లేకుండా అందర్నీ రోడ్డున పడేయడం ఖాయమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. తమ నాయకుడు చంద్రబాబును ఎందుకు అరెస్టు చేశారంటే ఈ రోజుకీ సమాధానం చెప్పలేకపోతున్నారని, ఆధారాలు చూపలేకపోతున్న ప్రభుత్వ తీరుని ఏం అనాలో చెప్పాలని అయన సూటిగా ప్రశ్నించారు.

## దేశంలోనే అతిపెద్ద ఆర్థిక నేరస్తుడు జగన్ రెడ్డి.. జీ. వి



వినుకొండ (చైతన్యరథం): లక్షల కోట్లు దోచుకున్న అవినీతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఒక్క అవకాశం అని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇస్తే నాలుగేళ్లలో 3.35 లక్షల కోట్లు ఇష్టానుసారంగా దోచుకున్నారని జీవి అంజనేయులు ఆరోపించారు. చంద్రబాబుతో మేము సైతం నినాదంతో వినుకొండలో చేపట్టిన టీడీపీ రిలే నిరాహార దీక్షలు మంగళవారం 14వ రోజుకు చేరుకోగా జీ.వి అంజనేయులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం జగన్ రెడ్డికి ఉన్న ఆస్తులు, ప్రస్తుత ఆయన లక్షల కోట్ల ఆస్తులను పరిశీలిస్తే ఇన్ని లక్షల కోట్ల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చినాయో చెప్పే దమ్ము ఈ జగన్‌రెడ్డికి ఉందా అని అయన ప్రశ్నించారు. ఇసుక లిక్కర్ మాఫియాతో వేల కోట్లు దోచుకుంటున్నారని అన్నారు. ఎటువంటి అవినీతి మచ్చ లేని నాయ కుడు చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షలాది మంది నిరుద్యో గులకు నైపుణ్యత శిక్షణ అందించి వేలాదిమందికి ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించినందుకా చంద్రబాబును చేయడం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరులో టీడీపీ బీసి సెల్ ఆధ్వర్యంలో జలదీక్ష



- నెల్లూరు పెన్నానదిలో చంద్రబాబుకు మద్దతుగా ధర్మవరం వినూత్న నిరసన

నెల్లూరు (చైతన్యరథం): అక్రమ అరెస్టు నుంచి విముక్తి కల్పించాలని, నెల్లూరు సిటీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్మవరం సుబ్బారావు నెల్లూరు పెన్నా నదిలో జలదీక్ష నిర్వహించారు. గుప్తాపార్కు సెంటర్ నుంచి పెన్నానది వరకు 3కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి పెన్నానది లో జలదీక్ష చేపట్టారు. "మేము సైతం బాబు కోసం, సైకో పోవాలి సైకిల్ రావాలి" అని బాబును వెంటనే విడుదల చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక శివాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మెన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాలలో వైసీపీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, చంద్రబాబు, లోకేష్ చేపట్టిన బహిరంగ సభకుల ప్రజల నుంచి పెద్దఎత్తున లభిస్తున్న మద్దతు చూసి జగన్ రెడ్డి వెన్నులో వణుకుపట్టిందన్నారు. ఎలాగైనా చంద్రబాబును తిరగకుండా చూడాలన్న ఉద్దేశంతోనే ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక, అరాచక , నియంతృత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకొని పోవాలని ధర్మవరం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 49 డివిజన్ అధ్యక్షులు బండి ప్రసాద్ ,టీడీపీ గౌరవ అధ్యక్షులు సిద్దకళాచారి, 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, అధ్యక్షులు ఎనిక్కపాటి చెంగయ్య , కల్వకుంటబాస్కర్, అద్దంకి చంద్ర , కోటపాటి రాజ, పూంగవనం శివ, సుదా, వీరమల్లు చంద్ర, కంచి క్రిష్ణ, సాయిక్రిష్ణ, బల్లోల చంద్ర, రత్నం, రాజు తదితరులు పాల్గొన్నారు..

# చంద్రబాబు అరెస్టు జగన్ శాడిజానికి నిదర్శనం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): స్కిల్ డెవలప్మెంట్ పెద్ద కుంభకోణమని ప్రచారమే తప్ప ఇందులో ఎలాంటి వాస్తవం లేదని, ఇది కావాలని రాజకీయ కక్షతో చేసిన పనే అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. మంగళవారం ఉదయం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు తీవ్రంగా ఖండిస్తూ విజయవాడ ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ... సీమెన్స్ ఎం.డి.ని, మరో ముగ్గురు వ్యక్తులను అక్రమంగా అరెస్టు చేసి నెలల తరబడి జైలులో వుంచి చంద్రబాబునాయుడుపైన ఆరోపణలు చేయాలనీ వారిని హింసించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనబడుతుందని, పీకలలోతు అవినీతిలో కూరుకుపోయిన జగన్మోహన్ రెడ్డికి తాను చేపట్టినదానిలో తప్ప చంద్రబాబు చేసిన ప్రతిదానిలోను అవినీతి ఉందని భావించటం మూర్ఖత్వం తప్ప మరొకటి లేదని అన్నారు. ఎ.పి.ఎస్.డి.సి.లో కార్యదర్శి ప్రేమ్ చంద్రారెడ్డి పేరు మినహాయించి మిగిలినవారిపై కేసులు పెట్టటం ఏ విధంగా సబబు అన్నారు. రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు రూ.279 కోట్లు నిధులను దారిమళ్లించి కాజేస్తే స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 6 ఎక్స్ లెన్స్ సెంటర్లలో 36 టెక్నికల్ స్కిల్ ఇన్స్టిట్యూషన్ ద్వారా 2,40,000 మందికి శిక్షణ, 72,000 మందికి ఉద్యోగాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నేను 16 నెలలు జైలులో ఉన్నాను చంద్రబాబు నాయుడిని 16 రోజులైనా జైలులో పెట్టాలనేది తన జీవిత లక్ష్యమన్నట్లు జగన్ కక్ష సాధిస్తున్నారు అన్నారు.

లక్షల కోట్లు అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు జగన్ రెడ్డి కుటుంబం, ఆర్థిక మాంద్యం దిశగా పయనిస్తున్న రాష్ట్ర దుస్థితి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే మాజీ ఐ.ఎ.ఎస్.అధికారి లక్ష్మీనారాయణపై, గంట సుబ్బారావు, కృష్ణప్రసాద్ లపై తప్పుడు ఆరోపణలు చేసారని అన్నారు. సీమెన్స్, డిజైన్ టెక్, ఎ.పి.స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనే మూడు సంస్థలు కలిపి ఈ ప్రాజెక్టు కోసం ట్రిపార్టీ అగ్రిమెంట్ చేసుకున్నాయని ఇందులో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వాటా కేవలం 10 శాతం మాత్రమేనని వాస్తవం ఇలా వుంటే ఈ ప్రాజెక్టులో 279 కోట్లు అవినీతి జరిగిందని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కడప ఇడుపులపాయ ఎస్టేట్ సమీపానికి కూడా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని తీసుకువెళ్లిన ఘనత చంద్రబాబునాయుడుదేనని, యువతకు స్వర్ణయుగం అనేలా నైపుణ్యాభివృద్ధి, నిరుద్యోగభృతి అందించే వేలాదిమంది తమ కాళ్లపై తాము నిలబడేలా చేసిన చంద్రబాబు నాయుడుపై అసత్య ఆరోపణలు చేయటం జగన్ రెడ్డి సైకోయిజానికి నిదర్శనమన్నారు. ఎఫ్.ఐ.ఆర్.రిజిస్ట్రేషన్ చేసిన 18 నెలలకు విచారణాధికారులు లేకుండా డి.ఐ.జి. స్థాయి అధికారి ఏ విధంగా చంద్రబాబును అరెస్టు చేస్తారని ప్రశ్నించారు.

అసత్య ఆరోపణలు ఎదుర్కొంటు, రిమాండులో వున్నచంద్రబాబుకు సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుఅక్రమ అరెస్టును నిరసిస్తూ

# పద్మశాలి, దేవాంగుల సంఘసభ్యుల రిలే నిరాహార దీక్ష

- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు

**రాజోలు (చైతన్యరథం):** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పద్మశాలి, దేవాంగుల సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన రిలే దీక్షలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు పాల్గొన్నారు. బలహీన వర్గాలకు చెందిన దివ్యంగుడు వింజమూరి వెంకటేశ్వరరావు చంద్రబాబు కు మద్దత్తు తెలియజేస్తూ సంతకం చేసారు. చంద్రబాబు కు మద్దత్తు గా రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు బొంతు రాజేశ్వరావు, గొల్లమందల పూర్ణ చంద్రరావు, మత్తే జయప్రకాశ్, సూరిశెట్టి శ్రీనివాస్, గుబ్బల ఫణి కుమార్, మల్లిపూడి సత్తిబాబు, మేడిచర్ల సత్యవాణి రాము, ముత్యాల సాయిరాం, అవుపాటి శివజ్యోతి ఉండపల్లి



అంజి, కాకర్ల శ్రీనివాస్, ఉల్లింక సత్తిబాబు, పినిశెట్టి బుజ్జి, గుండాబత్తుల తాతాజీ, మంగెన నాగభూషణం, మంగెన బాబు, మంగెన కృష్ణ, ముద్దల శ్రీనివాస్, దూది శంకరం, మంగళంపల్లి, నామన నాగభూషణం, కుసుమ నాని, నల్లి పవన్ ప్రసాద్, మంగళంపల్లి గధ, కోళ్ల బాబీ, ఉలిశెట్టీ అన్నపూర్ణ లు దీక్షా శిభిరానికి వచ్చి మద్దత్తు తెలియజేసినారు.

ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ అధికారంలో ఉండగా నేత కార్మికులకు అండగా నిలబడి వారి అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడుకు కష్ట కాలంలో పద్మశాలి, దేవాంగ కుటుం బాల సంఘాల నాయకులు దీక్షకు మద్దత్తు తెలియజేసినందుకు గొల్లపల్లి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మోటూరి సుబ్రహ్మణ్యం, జాన పార్వతీశం, బళ్ల లింగ మూర్తి, గుంటు పండు రంగ, బూసిమ్ నాగ సుబ్రహ్మణ్యం, మంగెన భూదేవి, ముందునూరి చినబాబు, సాగి రంగరాజు, కొల్లాబత్తుల కుమార్, చెల్లింగి సత్యనారాయణ, అడబాల సాయిబాబు, బందెల పద్మ, మటపర్తి లక్ష్మి, పనసా సుజాత, కందికట్ల నిర్మల, అడబాల వెంకట సూరిబాబు, అంతర్వేదిపాలెం పుల్లయ్య, ఉంద్రాజవరపు బాబూరావు, ఇంజటి సుధాకర్, చెల్లుబోయిన నర్సింహామూర్తి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనపై ఎలుగెత్తిన గొంతుకలు


చంద్రబాబు విడుదల కావాలంటూ తాడికొండలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెలుగు మహిళలు, కార్యకర్తలు


కదిరిలో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ వాస్తవాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు


హిందూపురంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు


నగిరిలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు


శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ నేతలు


రాజంపేటలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు కార్యకర్తలు


మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


అవనిగడ్డలో వర్షంలో సైతం శ్రేణుల రిలే నిరాహార దీక్షలు


కోడూరులో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ నేతలు, కార్యకర్తలు


సిల్క్ డెవలప్‌మెంట్ కేసులో వాస్తవాలను ప్రజలకు వివరిస్తున్న టీడీపీ నేత బడేటి చంటి


నిడదవోలులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపట్టిన బూరుగుపల్లి శేషారావు తదితరులు


గోపాలపురంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


చంద్రబాబుకు మద్దతుగా కదిరిలో నాయి బ్రాహ్మణుల రిలే నిరాహార దీక్ష


ధర్మవరంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


ఉంగుటూరులో ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు

# అరాచక పాలనపై ఎలుగెత్తిన గొంతుకలు

చైతన్యరథం



శ్రీసత్యసాయి జిల్లాలో రిలే నిరస దీక్ష చేపడుతున్న తెలుగు మహిళలు



మదనపల్లిలో అర్థనగ్నంగా రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు



రాయచోటిలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న రమేష్ కుమార్ రెడ్డి



చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నందులూరులో ఇసుకలో మునిగి నిరసన తెలుపుతున్న కార్యకర్తలు



ఇచ్ఛాపురంలోని బస్ స్టాండ్ సెంటర్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ కుమార్



మైదుకూరులో చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ టీడీపీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష



కడపలో దీక్ష చేపట్టిన కార్యకర్తలకు సంఘీభావం తెలియజేస్తున్న ఆర్. మాధవిరెడ్డి



జమ్మలమడుగులో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకు చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి సంఘీభావం



జగ్గయ్యపేటలో ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న నెట్టెం రఘురామ్, శ్రీరామ్ రాజగోపాల్




పులివెందులలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బీటెక్ రవి



రాజమండ్రి రూరల్ మండలంలో మత్సెటీ ప్రసాద్ ఆధ్వర్యంలో జల దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



సైకో పాలనకు వ్యతిరేకంగా పాణ్యంలో కళ్లకు గంతులు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న గౌరుచరితా రెడ్డి



ఎమ్మిగనూరులో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీ.వీ జయనాగేశ్వరరెడ్డి



సత్తెనపల్లిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న శ్రేణులకుసంఘీభావం తెలుపుతున్న ఆలపాటిరాజా, కన్నా లక్ష్మీనారాయణ



జంగారెడ్డిగూడెంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు

చైతన్యరథం

# అరాచక పాలనపై ఎలుగెత్తిన గొంతుకలు




చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆలూరులో న్యాయవాదుల ఆందోళనకు మద్దతు పలుకుతున్న కోట్ల సుజాతమ్మ



ఉరవకొండలో వాల్మీకి బోయల ఆధ్వర్యంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



ప్రొద్దుటూరులో సంతకాల సేకరణ చేపడుతున్న శ్రేణులు



చంద్రబాబు విడుదల కోసం గన్నవరంలో వివిధ ప్రార్థనామందిరాల్లో శ్రేణుల ప్రత్యేక ప్రార్థనలు



శింగనమలలో మోకాళ్లపై నిలుచొని ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



డోన్ లో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నేతలు



తిరువూరులో శావల దేవదత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు



కనిగిరిలో చంద్రబాబుకు మద్దతుగా ఓ బాలుడి నిరసన



నందిగామలో ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న తంగిరాల సౌమ్య



కావలిలో దివ్యాంగులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు



ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు



విజయవాడ సింగ్ నగర్ లో నల్లబెల్లూన్ లు ఎగురవేస్తున్న బొండా ఉమామహేశ్వరరావు



పత్తికొండలో బాబు కోసం మేము సైతం అంటున్న కే.ఈ శ్యామ్ బాబు, కార్యకర్తలు



రాజమండ్రిలో టీడీపీ శ్రేణుల నిరసనకు సంఘీభావం తెలుపుతున్న జనసేన కార్యకర్తలు



ఆదోనిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా న్యాయదేవత వేషధారణ చేపట్టి నిరసన వ్యక్తం చేస్తున్న చిన్నారి

# అరాచక పాలనపై ఎలుగెత్తిన గొంతుకలు




చిత్తూరు చంద్రగిరిలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు


విశాఖ వెస్టులోని 57వ డివిజన్‌లో నీటిలో దిగి ఆందోళన వ్యక్తం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


పలమనేరులో టీడీపీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


కొత్తపేటలో దున్నపోతు చూపిస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బండారు సత్యనందరావు


చిత్తూరులో ఆందోళన నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు


కుప్పంలో టీడీపీ కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


పూతలపట్టులో రిలే నిరాహార దీక్ష


పార్వతీపురంలో జలదీక్ష చేపట్టిన కార్యకర్తలు


అరకులో చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు


రంపచోడవరంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేస్తున్న వంతల రాజేశ్వరీ


పుట్టపర్తిలో శ్రేణులకు సంఘీభావం తెలుపుతున్న పల్లె


కురుపాంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తూ కరపత్రాల పంపిణీ


కాకినాడ రూరల్ ప్రాంతంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న పిల్లి అనంతలక్ష్మీ తదితరులు


పెడనలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న టీడీపీ శ్రేణులు


పాతపట్నంలో తెలుగుయువత నేతల రిలే నిరాహార దీక్ష

చైతన్యరథం

# అరాచక పాలనపై ఎలుగెత్తిన గొంతుకలు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో రిలే నిరసన ర్యాలీ చేపడుతున్న కార్యకర్తలు, నాయకులు




కాకినాడ సిటీలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న వనమాడి కొండబాబు



పెద్దాపురంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన శ్రేణులు




అనంతపురంలో రోడ్డుపై నిరసన



జీడీ నెల్లూరులో చేతులకు బేడీలు వేసుకుని నిరసన



కమలాపురంలో నిరసన పాదయాత్ర చేపట్టిన శ్రేణులు



మాచర్ల నియోజకవర్గం రెంటచింతలలో జలదీక్ష చేపట్టిన టీడీపీ కార్యకర్తలు



శ్రీకాకుళంలో గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నల్లబెల్లూన్ లతో నిరసన తెలుపుతున్న శ్రేణులు




దర్శిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు




విజయవాడ తూర్పు నియోజకవర్గంలో తెలుగు మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్న గద్దె అనురాధ



మడకశిరలో పార్టీ శ్రేణుల నిరసన



పోలవరం నియోజకవర్గంలోని ప్రజలకు వాస్తవాలు తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొరగం



రాజానగరంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన బొడ్డు వెంకటరమణ చౌదరి



అనపర్తి నియోజకవర్గం బిక్కవోలులోని వినాయకుని ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నల్లిమిల్లి



కళ్యాణదుర్గంలో సిల్క్ డెవలప్‌మెంట్‌లోని వాస్తవాలను తెలియజేస్తూ ప్రచారం చేపట్టిన మాదినేని ఉమాత

# మహిళా బిల్లు రాగానే వహిదా రెహమాన్‌కు ఫాల్కే అవార్డు గర్వకారణం: అనురాగ్ ఠాకూర్



న్యూఢిల్లీ: 2021 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ప్రముఖ బహుభాషా నటి వహిదా రెహమాన్ ఎంపిక అయ్యారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాగూర్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారతీయ సినిమాకు చేసిన విశిష్ట సేవలకు గాను వహిదా రెహమాన్‌ను ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసినట్టు చెప్పారు. చారిత్రక మహిళా బిల్లును పార్లమెంటులో ఆమోదించిన తరుణంలోనే ఫాల్కే అవార్డుకు వహిదా రెహమాన్ ఎంపిక కావడం గర్వకారణమని ఒక ట్వీట్‌లో అభినందనలు తెలిపారు.

'వహిదా రెహమాన్‌కు దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ప్యాసా, కాగజ్ కాఫూల్, చౌద్వీ కా చాంద్, సాహెబ్ బీబీ ఔర్ గులామ్, గైడ్, ఖామోసి వంటి పలు హిందీ చిత్రాలు చేశారు. ఐదు దశాబ్దాల నట చరిత్రలో ఎన్నో గొప్ప పాత్రలు చేశారు. ఆమె నటించిన రేష్మా అండ్ షెర చిత్రానికి జాతీయ ఉత్తత చిత్రం అవార్డు వచ్చింది. పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు ఆమెను వరించాయి. కఠోర పరిశ్రమ, వృత్తి నిబద్ధతతో భారతీయ మహిళా శక్తిని వహిదా చాటుకున్నారు. 'నారీ శక్తి వందన్' బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరుణంలోనే ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం రావడం అందరూ గర్వించదగిన విషయం. సినిమాలు, ఫోటోగ్రఫీ, సమాజ సేవ వంటి రంగాల్లోనూ వహిదా తమ ప్రతిభను, సేవాభావాన్ని చాటుకున్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు పేరుప్రతిష్టలు తెచ్చిన వారిలో ఒకరైన వహిదా రెహమాన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాను" అని అనురాగ్ ఠాకూర్ తన ట్వీట్‌లో తెలిపారు.

వహిదా రెహమాన్‌కు ఈ ఏడాది చివర్లో 'దాదాసాహెబ్ ఫాల్కే' జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఆమెకు ముందు భారత చలనచిత్ర పరిశ్రమ నుంచి ఆశా పరేఖ్ ఈ అవార్డును అందుకున్నారు.

# దేశ రాజధానిని షేక్ చేసిన చోరీ ఘటన

- జ్యువెలరీ షోరూంలో ఏకంగా రూ.25 కోట్ల నగలు ఎత్తుకెళ్లిన దొంగలు..



ఢిల్లీ : భారతదేశ రాజధాని ఢిల్లీలో నగల దుకాణంలో భారీ దోపిడీ జరిగింది. బీభత్సం సృష్టించిన దుండగులు రూ.20 నుంచి 25 కోట్ల విలువైన బంగారు ఆభరణాలతో పరార య్యారు. దక్షిణ ఢిల్లీలోని జంగ్‌పూర్ సమీపం భోగాల్ ప్రాంతంలో ఉన్న ఉమ్రావ్ జ్యూయలరీ దుకాణంలో ఈ భారీ చోరీ జరి గింది. ఉమ్రావ్ జ్యువెలర్స్‌లో కోట్లాది రూపాయల దోపిడీ జరగడం దేశ రాజధానిని షేక్ చేసింది. సీసీటీవీ లతో పాటు పటిష్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ ఈ భారీ దోపిడీ జరగటం పట్ల వ్యాపారులతో పాటు స్థానికుల్లోనూ ఆశ్చర్యం కలిగిస్తోంది.

భారీ దోపిడీకి పక్కా ప్లాన్‌తో దిగిన దొంగల ముఠా ముందుగా జ్యువెలరీ షాపు సీసీటీవీలను డిస్‌కనెక్ట్ చేసింది. అపై టెర్రస్ నుండి 4 అంతస్తుల భవనంలో ఉన్న ఈ నగల దుకాణంలోకి ప్రవేశించారు.. తర్వాత మెట్లు దిగి గ్రౌండ్ ఫ్లోర్‌కు చేరుకున్నారు.. అక్కడ ఓ జ్యువెలరీ షాపు స్ట్రాంగ్ రూం ఉందని వారు ముందుగానే తెలుసుకున్నారు. ఆ తర్వాత స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేందుకు దాని గోడకు పెద్ద కన్నం వేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన కోట్లాది రూపాయల విలువైన నగలు మొత్తం మూటగట్టేశారు. దాంతో పాటు షోరూంలో కస్టమర్లు చూసేందుకు అందుబాటులో ఉంచిన నగలను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు.

ప్రతి సోమవారం దుకాణానికి సెలవు కావడంతో అదివారం సాయంత్రమే షోరూంకు తాళాలు వేసి వెళ్లిపోయారు షోరూం యజమాని, సిబ్బంది. తిరిగి మంగళవారం అంటే సెప్టెంబర్ 26న ఉదయం యథావిధిగా షో రూమ్ తెరిచేందుకు వచ్చారు. షాపు తెరిచిన సిబ్బంది, చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు జ్యులవెరీ షోరూమ్‌ని సందర్శించారు. చుట్టుపక్కల ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరా ఫుటేజ్‌ని సేకరించి పరిశీలిస్తున్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి క్లూ లభించలేదని, ఎవరినీ అరెస్టు చేయలేదని తెలిసింది. ఇదిలా ఉంటే, సెప్టెంబర్ 25న హర్యానాలోని అంబాలాలో కూడా ఇదే తరహా దోపిడీ జరిగింది. అక్కడి సహకార బ్యాంకులోకి చొరబడిన దొంగలు నగలు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు. బ్యాంకులోకి ప్రవేశించేందుకు గ్యాస్ కట్టర్‌తో గోడకు రంధ్రం చేసి 32 లాకర్లను పగులగొట్టినట్లు పోలీసులు తెలిపారు. వారాంతానికి బ్యాంకు మూసి ఉండడంతో సోమవారం ఉదయం చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది.

# మణిపూర్‌లో కిడ్నాప్ అయిన ఇద్దరు విద్యార్థుల హత్య

- వైరల్ అయిన ఫోటోల్లో సాయుధ బృందం



మణిపూర్ : మణిపూర్‌లో హింస ఇంకా కొనసాగుతూనే ఉంది. జులైలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు హత్యకు గురైన ఫొటోలు తాజాగా సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. మెయిటీ తెగకు చెందిన ఇద్దరు విద్యార్థులు హిజమ్ లింతోయింగంబి , ఫిజమ్ హెమిజిట్ లు ఓ అటవీ క్యాంపులో గడ్డిపై కూర్చుండగా వెనక దూరంలో సాయుధులు నిల్చున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక రెండవ ఫొటోలో వారిద్దరూ చనిపోయి నేలపై పడి ఉన్నారు. ఈ ఫొటోలు వెలుగులోకి రావడంతో మరోమారు ప్రభుత్వంపై నిరసనలు వెల్లువెత్తాయి. ఈ కేసును ఇప్పటికే పర్యవేక్షిస్తున్న సీబీఐ వారి జాడను గుర్తించడంలో విఫలమైందంటూ కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ప్రారంభమైన కొన్ని రోజులకే సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ అయిన 47 ఏళ్ల సమరేంద్ర సింగ్ కనిపించకుండా పోయారు. ఘటనలకు సంబంధించిన వార్తలు కవర్ చేసేందుకు సమరేంద్ర సింగ్.. కాంగ్‌పోక్పీ ప్రాంతం వైపు వెళ్లాడని.. అప్పటి నుంచి వారి ఫోన్లు స్విచ్చాఫ్ వస్తున్నాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పరిస్థితులు అదుపులోకి వచ్చాయని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జులై 6 వ తేదీన మణిపూర్‌లో కొన్ని ఆంక్షలను సడలించారు. కానీ ఆ తరువాత నీట్ కోచింగ్ కోసం ఇంటి నుంచి వెళ్లిన 17 ఏళ్ల హిజామ్ లువాంగ్బీ, ఆమె స్నేహితుడు కనపడకుండా పోయారు. అయితే వీరందరు మిస్సింగ్ కావడం వెనక ఒక్కోరికీ ఒక్కో కారణం ఉందని అందరూ భావిస్తూ వచ్చారు. అయితే హత్యకు గురైన ఈ ఇద్దరు విద్యార్థులు జులైలో ఓ షాపులో వద్దనున్న సీసీటీవీ కెమెరాల్లో కనిపించారు. ఆ తర్వాతి నుంచి వారి జాడ కనిపించలేదు. వారు హత్యకు గురైన ఫొటోలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై వేగంగా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని తెలిపింది. విద్యార్థుల కిడ్నాప్, హత్య వెనక ఉన్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించింది. ప్రజలు సంయమనం పాటించాలని, దర్యాప్తు సంస్థలను వాటి పని చెయ్యనివ్వాలని కోరింది.

# డిసెంబర్ కల్లా గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి

- జనవరి 22న ప్రాణప్రతిష్ఠ



లక్నో: ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మూడంతస్తుల ఈ ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ డిసెంబర్ చివరి కల్లా పూర్తవుతుందని రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉండవచ్చని అన్నారు. జనవరి 20 నుంచి 24 మధ్య ఏరోజైనా ప్రాతిప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారని, కచ్చితమైన తేదీని ప్రధానమంత్రి కార్యాలయం ఇంకా తెలియజేయలేదని చెప్పారు. ఆలయ నిర్మాణ పనులపై మిశ్రా మాట్లాడుతూ, ఆలయ శిఖరానికి సంబంధించిన డిజైన్ వర్క్ జరుగుతోందని, ఏటా శ్రీరామ నవమి రోజున గర్భాలయంలోని దేవతా విగ్రహాలపై సూర్య కిరణాలు ప్రసరించేలా దీన్ని డిజైన్ చేస్తున్నారని చెప్పారు.

బెంగుళూరులో శిఖర నిర్మాణం జరుగుతోందని, సైటింస్ట్‌లు పర్యవేక్షణలో డిజైన్ వర్క్ జరుగుతోందన్నారు. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పుణెలోని మరో ఇన్‌స్టిట్యూట్ కలిసి కంప్యూటరైజ్డ్ ప్రోగ్రాం రూపకల్పన చేస్తున్నట్టు తెలిపారు. కాగా, అయోధ్య రామాలయం రామ్‌లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రాణప్రతిష్ఠ చేసే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని శ్రీరామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు లాంఛనంగా ఆహ్వానించనుంది. జనవరి 14వ తేదీ మకర సంక్రాతి తర్వాత రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రక్రియ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనుంది. పదిరోజుల పాటు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయి. ప్రాణప్రతిష్ఠ అనంతరం జనవరి 24 నుంచి భక్తులను దర్శనానికి అనుమతించే వీలుంది. కాగా, ప్రాణప్రతిష్ఠకు ఎందర్ని ఆహ్వానించ నున్నారని అడిగినప్పుడు, సాధువులు, సంతులు, రామాలయ ఉద్యమంతో ముడిపడిన వ్యక్తులతో సహా 10,000 మందితో ప్రాథమిక జాబితా సిద్ధం చేస్తున్నామని మిశ్రా తెలిపారు.

# అక్టోబర్ 7న 52వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం



ఢిల్లీ : వస్తు, సేవల పన్నుకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే జీఎస్టీ కౌన్సిల్ సమావేశం వచ్చే నెలలో జరగనుంది. అక్టోబర్ 7వ తేదీన న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 52వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహిం చనున్నారు. ఈ సమావేశానికి ఆయా రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని జీఎస్టీ కౌన్సిల్ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా వెల్లడించింది. అయితే, ఈ భేటీలో ఏయే అంశాలపై చర్చించనున్నారో మాత్రం వెల్లడించలేదు. మరోవైపు 51వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఆగస్టు 2వ తేదీన జరిగింది. ఆ సమావేశంలో క్యాసినో, గుర్రపు పందేలు, ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# 40 రోజుల్లో 10 పులులు మృతి.. రంగంలోకి టైగర్ కమిషన్



ఊటీ : తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఇటీవల పులుల మృతి ఆందోళన కరంగా మారింది. ఆ జిల్లాలో గడిచిన 40 రోజుల్లో సుమారు 10 పులులు మృతి చెందాయి. దాంట్లో ఆరు పులి పిల్లలు కూడా ఉన్నాయి. అయితే పులుల మృతి ఘటనలను దర్యాప్తు చేపట్టేందుకు జాతీయ టైగర్ కమీషన్‌కు చెందిన బృందం నీలగిరికి చేరుకున్నది. పులుల మృతిపై ఆ బృందం విచారణ మొదలుపెట్టింది. ఊటీలో ఉన్న అటవీ ప్రాంతాన్ని ఆ బృందం విజిట్ చేసింది.

నేషనల్ టైగర్ కమిషన్ క్రైం బ్రాంచ్ బృందంలో ఇన్‌స్పెక్టర్ జనరల్ మురళీకుమార్, సెంట్రల్ ఫారెస్ట్ యానిమల్ క్రైమ్ ప్రివెన్షన్ యూనిట్ సౌత్ జోన్ డైరెక్టర్ కృపా శంకర్, సెంట్రల్ ఫారెస్ట్ యానిమల్ రీసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ రమేశ్ కృష్ణ మూర్తి ఉన్నారు. పులుల మృతి వివాదాస్పదం కావడంతో.. ముదుమలై టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేశారు. పులి కూనలకు చెందిన తల్లిపులుల ఆచూకీని ఇంత వరకు అధికారులు పసికట్టలేదు. కూనల్ని విడిచిపెట్టి తల్లి పులి 200 మీటర్ల దూరం దాటి వెళ్లదని, అయితే తల్లి పులుల్ని చంపి ఉంటారన్న కోణంలో విచారణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఊటీ తర్వాత చిన్న కూనూరు ప్రాంతంలో దర్యాప్తు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. కూనూరులో ఇటీవల నాలుగు పులి పిల్లలు మృతిచెందాయి.

# ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలో మరో పతకం.. సెయిలింగ్ ఈవెంట్లో రజతం

చైనాలోని హాంగ్ ఝౌ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడలు 2023లో భారత్‌కు మరో స్వర్ణం లభించింది. ఈసారి మహిళల డింగీ సెయిలింగ్ ఈవెంట్లో నేహా ఠాకూర్ రజత పతకం సాధించింది. ఆసియా క్రీడల్లో మూడో రోజు (మంగళవారం) భారత్‌కు ఇది తొలి పతకం కాగా, ఓవరాల్గా 12వది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు 2 స్వర్ణాలు సహా 11 పతకాలు సాధించింది. తొలిరోజు 5, రెండో రోజు 6 పతకాలు భారత్కు దక్కాయి. ఇప్పుడు మూడో రోజు భారత్ ఖాతా తెరిచింది నేహా ఠాకూర్. మూడో రోజు మిగిలిన గేమ్ ల్లోనూ భారత్ నుంచి అద్భుతమైన ప్రదర్శన కనిపించింది. భారత మహిళల స్క్వాష్ జట్టు 3-0తో పాకిస్థాను ఓడించింది. భారత మహిళల స్క్వాష్ జట్టులో తన్వీ ఖన్నా, జోష్నా చినప్ప, అనాహత్ సింగ్ ఉన్నారు. పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో భారత్ తరఫున అనాహత్ అద్భుత ప్రదర్శన చేసింది. అనాహత్ 11-6, 11-6, 11-3తో పాకిస్థాన్కు చెందిన సాదియా గుల్ను ఓడించి 3-0తో



విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత రెండో మ్యాచ్లో జోష్నా చినప్ప 3-0తో పాకిస్థాన్కు చెందిన నూర్ ఉల్ హక్ సాదియాపై విజయం సాధించింది. జోష్న చినప్ప ఈ మ్యాచ్లో 11-2, 11-5, 11-7తో విజయం సాధించింది. చివరి మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి తన్వీ ఖన్నా విజయం సాధించి 3-0తో భారత్‌ను గెలిపించింది.

### పురుషుల హాకీ జట్టు వరుసగా రెండో విజయం సాధించింది

ఇప్పటి వరకు పురుషుల హాకీ జట్టు చాలా మంచి ఫామ్లో ఉంది. హర్మన్ ప్రీత్ సింగ్ సారథ్యంలోని టీమిండియా ఆసియా క్రీడల మూడో రోజు గ్రూప్ స్టేజ్లోని రెండో మ్యాచ్లో 16-1తో సింగపూర్ను ఓడించింది. ఈ మ్యాచ్లో భారత్ తరఫున కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ నాలుగు గోల్స్ చేశాడు. గ్రూప్ దశలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 16-0తో ఉజ్బెకిస్థానన్ను ఓడించింది. భారత హాకీ జట్టు గ్రూప్ దశలో రెండు మ్యాచ్లో మొత్తం 32 గోల్స్ చేసింది. హాకీ ఆటగాళ్లు మంచి ఫామ్లో ఉన్నారు. రెండు మ్యాచ్ ల్లోనూ ఆ జట్టు ఏకపక్షంగా విజయం సాధించింది.

## ఇమ్రాన్ ఖాన్‌కు సైఫర్ కేసులో జ్యుడీషియల్ రిమాండ్ అక్టోబర్ 10 వరకూ పొడిగింపు



సైఫర్ కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జ్యుడీషియల్ కస్టడీని పాకిస్థాన్లోని ప్రత్యేక కోర్టు మంగళవారం 14 రోజుల పాటు పొడిగించింది. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీకి కూడా నాయకత్వం వహిస్తున్న ఖాన్, గత నెలలో వాషింగ్టన్లోని ఆ దేశ రాయబార కార్యాలయం పంపిన కేబుల్ (అకా సైఫర్)ను బహిర్గతం చేయడం ద్వారా అధికారిక రహస్యాల చట్టాన్ని ఉల్లంఘించారని ఆరోపించారు. కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. గతేడాది మార్చిలో ఖాన్ రిమాండ్‌పై జైలుకు వెళ్లడం ఇది మూడోసారి. గత 14 రోజుల రిమాండ్ నేటితో ముగిసింది. జిల్లా జైలు దాడిని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అబుల్ హస్నత్ జుల్కర్నైన్ విచారించారు. తోష్ ఖానా కేసులో ఖైదు చేయబడిన తర్వాత ఖాన్ ఆగస్టు 5 నుండి కస్టడీలో ఉన్నారు.

విచారణ అనంతరం, విచారణ పూర్తి చేసేందుకు అక్టోబర్ 10 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించాలని కోర్టు ఆదేశించింది. అలాగే మాజీ విదేశాంగ మంత్రి షా మెహమూద్ ఖురేషీ రిమాండ్ను కూడా కోర్టు పొడిగించింది. ఖాన్ను రావల్పిండి లేదా అడియాలా జైలుకు తరలించాలని ఇస్లామాబాద్ హైకోర్టు సోమవారం అధికారులను ఆదేశించినప్పటికీ, ఆ ఆదేశం అమలు కాలేదు. భద్రతా కారణాల దృష్ట్యా జైలులో కేసు విచారణకు అధికారులు గతంలో అనుమతి ఇచ్చారు.

## ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి దాడి

ఉక్రెయిన్ ఓడరేవుపై రష్యా మళ్లీ క్షిపణి దాడి జరిగింది.. ఈ దాడిలో నలుగురు మృతిచెందగా.. 13 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. నల్ల సముద్రం ఒడెస్సా నగరానికి సమీపంలోని ఓడరేవుపై రష్యా ఆదివారం రాత్రి డ్రోన్ బాంబులు, క్షిపణులతో దాడి చేసింది. ఉక్రెయిన్ యొక్క వైమానిక రక్షణ ఆ క్షిపణులను, డ్రోన్లను అడ్డగించి నాశనం చేసింది. 12 'గాలిబ్' క్షిపణులలో ఒకటి ప్రయోగించబడిం రెండు P-800 ఓనిక్స్ క్షిపణులు విమాన విధ్వంసక క్షిపణులచే ఛేదించబడకుండా లక్ష్యాలను చేధించాయి. ఇందులో పోర్టు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. ఒక ధాన్యాగారం కూడా ధ్వంసమైంది. అంతేకాకుండా, పాడుబడిన హోటల్ భవనం కూడా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. గత 24 గంటల్లో ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన దాడిలో నలుగరు మరణించగా.. 13 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ నాటోలో చేరడాన్ని నిరసిస్తూ గతేడాది ఫిబ్రవరి 24న ఆ దేశంపై రష్యా దాడి చేసింది. యుద్ధంలో భాగంగా, రష్యా నల్ల సముద్రంలో యుద్ధనౌకలను నిలిపివేసింది, ఆ సముద్రం ద్వారా ఇతర దేశాలకు ఉక్రెయిన్ వస్తువుల రవాణాను అడ్డుకుంది. దీని వల్ల అంతర్జాతీయ ఆహార సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాల్లో ఆహార కొరత సంక్షోభానికి ఐరాస కారణం అవుతుంది.

## ఇరుదేశాల సైనిక సంబంధాలపై ఎటువంటి ప్రభావం చూపదు.. కెనడా ఆర్మీ చీఫ్

భారత్-కెనడాల మధ్య దౌత్యపర సంబంధాలు ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసుతో దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ వివాదం ప్రస్తుతానికి ఇరుదేశాల సైనిక సంబంధాలపై ఎటువంటి ప్రభావం చూపదని కెనడా ఆర్మీ డిప్యూటీ చీఫ్ మేజర్ జనరల్ పీటర్ స్కాట్ అన్నారు. భారత్ వేదికగా నిర్వహిస్తోన్న 'ఇండో పసిఫిక్ ఆర్మీ చీఫ్స్ కాన్ఫరెన్స్'లో పాల్గొన్న ఆయన ఈ మేరకు మాట్లాడారు. భారత్కు రావడం సంతోషంగా ఉందన్న ఆయన.. ప్రస్తుత వివాదాన్ని రాజకీయ స్థాయిలో పరిష్కారానికి వదిలేసినట్లు



చెప్పారు. ఇప్పటివరకు నాకు తెలిసినంత మేరకు ప్రస్తుత ఉద్రిక్తతలు ద్వైపాక్షిక సైనిక సంబంధాలపై ఎటువంటి ప్రభావం చూపబోవు. ఇది రెండు దేశాల మధ్య రాజకీయ స్థాయి సమస్య. మా రెండు సైన్యాల మధ్య ఇది ప్రభావం చూపడం లేదు. సోమవారం రాత్రే భారత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండేతో మాట్లాడాను. ఇది రాజకీయ సమస్య అని, సైనికపరంగా ఎటువంటి సంబంధం లేదని ఇద్దరం ఒక అంగీకారానికి వచ్చాం' అని పీటర్ స్కాట్ చెప్పారు. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం స్థాపనే లక్ష్యంగా అందరం ఎలా పనిచేయగలమో చర్చిస్తున్నట్లు తెలిపారు.

## అణ్వాయుధాలు వాడితే... దాన్ని అంతం చేస్తాం... కిమ్‌కి హెచ్చరిక



75వ 'సాయుధ బలగాల దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన మిలిటరీ పరేడ్‌లో భాగంగా భారీ సంఖ్యలో ఆయుధాలు ప్రదర్శించారు. పదేళ్లలో ఈ స్థాయి ప్రదర్శన సాధించడం ఇదే తొలిసారి. ఉత్తర కొరియాను నిలువరించేందుకు బలమైన సైన్యాన్ని నిర్మిస్తామని ఆ దేశ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలను ఉపయోగిస్తే.. అమెరికాతో కలిసి కిమ్ (కిమ్ జాంగ్ ఉన్) పాలనను అంతం చేస్తామని హెచ్చరించారు.

దక్షిణ కొరియా యుద్ధ ట్యాంకులు, ఫిరంగి వ్యవస్థలు, డ్రోన్లు, శక్తివంతమైన బాలిస్టిక్ క్షిపణులు, ఉత్తర కొరియాలోని ఏ మూలకైనా చేరుకోగల ఇతర ఆయుధ వ్యవస్థలను ప్రదర్శించింది. వేలాది మంది సైనికులు రైఫిళ్లు, జెండాలతో కవాతులో పాల్గొన్నారు. అందులో 300 మంది అమెరికన్ సైనికులు కూడా ఉన్నారు. 2013 తర్వాత ఇదే అతిపెద్ద మిలిటరీ కవాతు అని స్థానిక అధికారులు పేర్కొంటున్నారు. శత్రువులో భయాందోళనలు రేకెత్తించే పటిష్టమైన మిలిటరీని నిర్మించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అధ్యక్షుడు యోల్ తెలిపారు. ఉత్తర కొరియా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే వెంటనే బదులిస్తామన్నారు. అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దక్షిణ కొరియా-అమెరికన్ కూటమి స్పందించి కిమ్ పాలనకు తెరపడుతుందని చెప్పారు.

## గ్యాస్ స్టేషన్‌లో పేలుడు

**- 20 మంది మృతి, 300 మందికి గాయాలు**

వేలాది మంది ప్రజలు అర్మేనియాలోకి ప్రవేశించడానికి రద్దీగా ఉండే గ్యాస్ స్టేషన్‌లో పేలుడు సంభవించంది. ఈ ఘటనలో కనీసం 20 మంది మృతి చెందగా.. దాదాపు 300 మంది గాయపడ్డారని నగోర్నో-కరాబాఖ్‌లోని వేర్పాటువాద అధికారులు మంగళవారం తెలిపారు. వీరికి స్థానిక ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఇందులో చాలా మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. నాగోర్నో- కరాబాఖ్ వివాదాస్పద ప్రాంతం విషయంలో



అజర్‌బైజాన్-అర్మేనియా మధ్య మరోసారి ఘర్షణ తలెత్తింది. దీంతో అక్కడి ఆర్మేనియా సైనిక దళాలపై అజర్‌బైజాన్ దళాలు దాడులు మొదలు పెట్టింది. దీంతో ఆ ప్రాంతంలోని వేల మంది తమ వాహనాల్లో అర్మేనియాకు బయలుదేరారు. రహదారులపై భారీగా రద్దీ ఏర్పడింది. ఈ క్రమంలో ఓ గ్యాస్ స్టేషన్ వద్ద ఇంధనం కోసం వాహనాలు క్యూ కట్టాయి. అదే సమయంలో అక్కడ భారీ పేలుడు సంభవించడంతో వందల మంది తీవ్రంగా గాయపడ్డారు.

సోమవారం అర్ధరాత్రి ప్రాంతీయ రాజధాని స్టెపనాకెర్ట్ వెలుపల ఉన్న గ్యాస్ స్టేషన్‌లో ప్రజలు తమ కార్లను నింపడానికి వరుసలో ఉండగా పేలుడు సంభవించింది. ప్రభుత్వ ఆరోగ్య విభాగం 13 మృతదేహాలను కనుగొన్నట్లు, పేలుడు కారణంగా గాయపడిన ఏడుగురు మరణించారని, దీనికి కారణం అస్పష్టంగానే ఉంది. 300 మంది ఆసుపత్రి పాలయ్యారని, వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. అజర్‌బైజాన్ ఈ ప్రాంతంలోని జాతి అర్మేనియన్ల హక్కులను గౌరవిస్తానని, 10 నెలల దిగ్బంధనం తర్వాత సరఫరాలను పునరుద్ధరిస్తానని ప్రతిజ్ఞ చేయగా, చాలా మంది స్థానిక నివాసితులు ప్రతీకార చర్యలకు భయపడి అక్కడి నుండి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నారు. నాగోర్నో-కరాబాఖ్‌ను అర్మేనియాకు కలిపే ఏకైక రహదారిని అజర్‌బైజాన్ దిగ్బంధించడంతో ఆ ప్రాంతంలో ఆహారం, మందులు, ఇంధనం కొరత ఏర్పడిందన్నారు.